Regd. No. H. NL. 18.   12 పేజీలు 75 పైసలు   25-11-1983 శుక్రవారం

రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
పొగతోటస్టార్ బ్రెడ్‌రోడ్ - పీలారుపార్ ప్రక్కన
నెల్లూరు - 524 003
ఫోన్: Off 3732-3717
మావద్ద బార్ స్టీల్స్, ఆంగ్లేరులు, చానల్స్, సిమెంటు హోల్‌సేల్‌గా
సరసమైన ధరలకు లభించును.
వెంటనే సంప్రదించండి.

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54   సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి   సంచిక 47

హై-ఫ్యాషన్ సూటింగ్స్, షర్టింగ్స్ మారేజి స్పెషల్ డిజైన్సు
VIMAL
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1.

ఉపఎన్నికల తర్వాత 'తెలుగుదేశం'లో సంక్షోభం?

ఉపేంద్ర జోరు తగ్గింది- భాస్కరరావు ప్రాబల్యం పెరిగింది!

తాను ఏవిధంగా పాలించినా పట్టించుకోకుండా సినీగ్లామర్‌పై మోజుతో ఓటు చేసి ప్రజలు తనకు బ్రహ్మరథం పడతారని ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు పెట్టుకున్న ధీమాకు ఉపఎన్నికల ఫలితాలు దావుదెబ్బతీసి రాజకీయంగా ఆయనను దయనీయమైన పరిస్థితిలో పడవేశాయి. ఒక్క సీటు ఓడిపోతే ఎన్. టి. రామారావు ప్రభుత్వానికొచ్చిన ప్రమాదం ఏమీలేదు; అయితే ఉపఎన్నికలలో ప్రజలు ఓటువేసినతీరు ఆయన ప్రభుత్వప్రతిష్ఠను బాగా దెబ్బతీసిందని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు. కాంగ్రెసేతర ప్రతిపక్షంతో పొత్తులేకపోతే పర్యవసానాలేమిటో ఈ ఉపఎన్నికల ఫలితాలు రుజువుచేసినందువల్ల పార్లమెంటు ఎన్నికలలో ఏవిధంగా నడచుకోవాలి; ఎట్లాచేస్తే కాంగ్రెస్(ఐ) ఓడిపోతుంది? అనే అయోమయావస్థలో పడి ప్రస్తుతం శ్రీ రామారావు కొట్టుమిట్టాడుతున్నట్లు తెలుస్తున్నది.

పెద్దపల్లి గెలుపువల్ల కాంగ్రెస్‌వారలు గతజనవరి ఎన్నికల్లో ఎదుర్కొన్న ఓటమి అవమానభారంనుంచి విముక్తి పొందించుకొని గర్వంగా తలఎత్తుకుంటుండగా, తెలుగుదేశంపార్టీవారుమాత్రం తలఎత్తుకోలేకపోతున్నారు. శాసనసభ లోపల, వెలుపల కాంగ్రెస్‌పార్టీపై కంటె లేస్తూ వీరావేశంతో విమర్శించే తెలుగుదేశం నాయకత్వం, కార్యకర్తలు తీరని అవమానం జరిగినట్లుగా బాధపడుతున్నారు. కల్లబొల్లి కబుర్లుచెప్పి మోసం చేస్తే ప్రజలు సహించరనేసత్యం ఉప ఎన్నికల్లో రుజువు అయిందని తమ నాయకులు ఇప్పటికైనా గుర్తించి లోటు పాట్లను దిద్దుకొని పరిపాలనచేస్తే పెద్దపల్లి ఓటమి ప్రభావం పెద్దగా వుండదని

హైదరాబాదులేఖ

వారంటున్నారు. జరిగిందేదో జరిగింది. ఇకనుంచైనా జాగ్రత్తగావుంటే మంచిదని వారు భావిస్తున్నారు. ఈ ఓటమి ప్రభావం ముఖ్యమంత్రిపై వుంటుందా? లేదా? అనేప్రశ్న ప్రస్తుతం రాజకీయ వర్గాలవారిని వేధిస్తున్నది. కాంగ్రెసేతర ప్రతిపక్షంతో స్నేహంగా వుండకపోతే కాంగ్రెసును ఓడించడం కష్టమని తెలుగుదేశం వర్గాలవారు భావిస్తున్నారు. పెద్దపల్లిలో సి. పి. ఐ. శక్తిసామర్థ్యం గురించి తక్కువగా అంచనావేసి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి నిలబెట్టాలని పట్టుబట్టి అందుకు కారకుడైన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర ప్రస్తుతం తీవ్ర విమర్శలకు గురవుతున్నారు. సి. పి. ఐ. అభ్యర్థికి మహావస్తే నాలుగైదువేల ఓట్లకంటే ఎక్కువరావని తెలుగుదేశం పార్టీ నాయకులు అంచనావేశారని తెలిసింది. తెలుగుదేశంపార్టీతో సన్నిహితంగావుండే ఒక కాంగ్రెసేతర ప్రతిపక్షం నాయకుడు ఈ సంగతిని ప్రస్తావిస్తూ పెద్దపల్లిమాదిరిగామార్పూరులోకూడా మాతో అభ్యర్థిగా కాంగ్రెసేతర ప్రతిపక్షంనుంచి నిలబెడితే ఆసీటుకూడా అధికారపార్టీకి గోవిందా అయిపోయేదని అన్నారు. ఈ ఉపఎన్నికలనుండి గుణపాఠం నేర్చుకోకపోతే ఎన్. టి. ఆర్. కిక ఇంకేవంగరుడు అనికూడా ఆయన అంచనావేశారు.

ఏదేమైతేనేమి మొన్నటి ఉపఎన్నికల ఫలితాల సవాలును ఎదుర్కొనేందుకు ఇకముందు ఎన్. టి. ఆర్. ఏమి చేయనున్నారు అని రాజకీయవర్గాలవారు ఆసక్తిగా వేచిచూస్తున్నారు. ఇకమీదటైనా మాటలు తగ్గించుకొని చిత్తశుద్ధితో చేతలకు కట్టుబడివుండకపోతే మొన్నటి ఓటమి ఎన్.టి.ఆర్. ప్రతిష్ఠను కొట్టిన గండిని పూడ్చుకోవడం కష్టమని రాజకీయ పరిశీలకులు అంచనావేస్తున్నారు.

—కౌశిక శివ సేతో

ఎంతో సొగసైనది స్పోర్టిఫ్ సూపర్ బైక్
SPORTIF
the superbike

స్పోర్టిఫ్ : ఎంతో సొగసు
ఎంతో దృఢత్వం
పైగా ఫ్రెంచి తయారి
త్వరలో బుకింగ్ ప్రారంభమవుతుంది
దరఖాస్తులు షో రూంలో, స్టేట్‌బ్యాంకులో దొరుకును
ఫ్రెంచి పియోజిట్
చాముండి సంయుక్త రంగంలో
రూపొందిన
స్పోర్టిఫ్
సూపర్ బైక్ ప్రదర్శన
83 నవంబరు 27 తేది
ఉదయం 9 గంటల నుండి
కస్తూరిబా కళాక్షేత్రంలో
జరుగుతుంది.
మోపెడ్‌లలో సాటిలేని
సొగసుల స్పోర్టిఫ్‌కు
ఆథరైజ్‌డ్ డీలర్లు
ఇందూర్ ఆటోమొబైల్స్
(నెల్లూరు, చిత్తూరు ప్రకాశం జిల్లాలకు డీలర్లు)
12/217, నారాయణరావుపేట-నెల్లూరు
PENNAR PUB.

సాహసికుల వాహనం

జీవితాన్ని సవాల్‌గా స్వీకరించి, సాహసంతో సఫలీకృత
మయ్యే 'హీరో'ల వంటి సాహసికుల వాహనం
హీరో మెజిస్టిక్ మోపెడ్
వాణ్యతలో సాటిలేని సంస్థగా పేరొందిన "హీరో"
కంపెనీవారిద్వితీయ వినూత్న ఉత్పాదన
'హీరో' కొనండి - 'హీరో'లుగా వుండండి!
-: ఆథరైజ్డ్ డీలర్స్ :-
సురేష్ ఆటోమొబైల్స్
(సి. ఆర్. సి. గ్రౌండ్స్ ఎదురుగా)
17/464 ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 4733
Pen. Pub.

మాటకచేరి

"మరుగేలరా
ఓ రాఘవా"
—ఈ త్యాగరాజ కీర్తన వినినవారు అరుదుగాకాపీ ఉండరని ఎంత గట్టిగా చెప్పవచ్చునో,
"మా గేలరా
త్యాగేశా"
—అనే శాహజీ కీర్తనను వినినవారు అరుదుగాకూడా ఉండరని అంతగట్టిగానే

త్యాగరాజుకు దారిచూపి మరుగునపడిన వాగ్గేయకారుడు శాహజీ

చెప్పవచ్చు. ఎం.ఎస్ గోపాలకృష్ణన్, ఓలేటి వెంకటేశ్వర్లువంటి సంగీత విద్వాంసులకే ఈ కీర్తన గూర్చి తెలియదంటే, ఇక మనబోంట్ల మాట ఎందుకు? ఒకవేళ ఎవరైనా ఈ కీర్తన తంజావూరు సరస్వతీమహల్ తాళపత్ర గ్రంథాలలో నిక్షిప్తమై ఉందని చెప్పినా, అది త్యాగరాజుకు అనుకరణ అయివుంటుందని కొట్టిపారేయడమూ సహజమే.

వరే విజానికి అనుకరణ ఇదికాదు; త్యాగరాయకీర్తనే దీనికి అనుకరణ. త్యాగరాజు 1780 నాటి వాడుకాగా, ఈ కీర్తనరాసిన శాహజీ 1720 ప్రాంతాలకు చెందినవాడు. ఇదొక్కటేకాదు; ఇటువంటి భక్తి శృంగార వైరాగ్య కృతులు దాదాపు ఇరువందలదాకా రాశాడాయన. అవన్నీ ఇప్పటికీ తంజావూరు గ్రంథాలయంలో గావసిద్దంలో వున్నాయి.

'శాంహరణమేలరా హరి' అని త్యాగరాజు అంటే, దానికి ముందుగానే 'శాంహరణ మేలరా త్యాగేశా, 'వనుబ్రోవరా' అన్నాడు శాహజీ. ఇటువంటి ఉదాహరణలు ఎన్నయినా చెప్పవచ్చు. శాహజీకి, త్యాగరాజుకు పోలికచూపుతూ ఆ పరిశోధనే చేస్తున్నారు కావలి 'జవహర్ భారతి'యందు డాక్టర్ జె. వి. సుబ్బరాయుడు. రెండు శతాబ్దాలకుపైగా తంజావూరు సరస్వతీమహల్ సొరుగుల్లో మూల్గుతున్న ఆనాటి వాగ్గేయకారుణ్ణి తట్టిలేపి, వెలుగులోకితెచ్చి అయన కృతులను సంగీతలోకానికి అందివ్వడానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ పారితోషకం పొందింది, దాని సుబ్బారాయుడుగారికి అప్పగించారు. సుబ్బరాయుడుగారు ఈ పరిశోధనా పథకాన్ని రెండుసంవత్సరాలలో పూర్తిచేస్తారట. అది పూర్తయితే, మరొక త్యాగరాజు మన సంప్రదాయ సంగీతాన్ని సుసంపన్నం చేస్తాడు.

ఇంతకూ ఎవరీ శాహజీ, ఏమాయన కథ అంటే- ఆయన తంజావూరును పరిపాలించినరాజు. అప్పట్లో శివాజీవంశానికి చెందినవాడట శాహజీ మహారాష్ట్రుడైనా తెలుగు భాషమీద గొప్ప అభిమానం ఆదరణ కల్గి ఉండేవాడు; స్వయంగా తెలుగు నేర్చుకొని ఎన్నో నాటకాలు, యక్షగానాలు రాశాడు. ఆయన రాసిన శంకరపల్లకీ సేవాప్రబంధం, విష్ణుపల్లకీ సేవా ప్రబంధం అనే రెండు సంగీత

—కొరవ 10 వ పేజీలో



దేశమంతటా పఖ్యాతి గాంచినవి
ప్రతి ఇంటా ఉండదగినవి

పెస్టీజ్
ప్రెజర్ కుక్కర్లు

సేల్స్ అండ్ సర్వీస్,

బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు.
ఫోన్: 4212

శ్రీ కామాక్షి ట్రేడర్స్

(కామాక్షీ నగర్)

నెల్లూరు నుండి మద్రాసుకుపోవు నేషనల్ హైవే రోడ్డుకు కుడివైపున సర్వేనంబరు 384, 385, 548, మరియు 549 నందు ఇండ్ల ప్లాట్లు వేయబడినవి.


నెలకు రు. 100/- లు;
40 వాయిదాలలో ఇంటి స్థలము లభించును.
ప్రతి నెల లక్కీ "డ్రా" కలదు

వివరములకు:
యల్. యస్. మల్లికార్జునరావు
C/o. నెల్లూరు పెద్దపోస్టాఫీసు - నెల్లూరు-524 004

దొంగతనాలకు దుర్వినియోగాలకు పుట్టినిల్లుగా పేదల

పౌల్ట్రీ కాంప్లెక్స్‌లు

ఈమాటంటే అందరికీ ఆగ్రహం కలుగుతుంది. పౌల్ట్రీ కాంప్లెక్సులవారికి, అధికార్లకు కూడా; కాని ఇదినిజం; దీనికి మినహాయింపు వుండవచ్చు; కొందరు నిజాయితీగా వుండవచ్చు; కాని అటువంటివాళ్ళు తక్కువేమోనన్ని ఈ పరిశీలకుని అభిప్రాయం. పౌల్ట్రీ కాంప్లెక్సుకు చెందిన పేదలు సొతులు, గుట్టుదొంగతనంగా రవాణా అవుతుంటే అధికార్లు నెల్లూరు (30), హెచ్. కె బాబు కాంప్లెక్సు - నెల్లూరు (80); నెల్లూరులోనే మరొకటి (23); పవ్వేరు (17), వాకాడు (14); కావలి (15); అవ్వంపాలెం (20); వీరరపాడు (15) వగైరాలు ప్రస్తుతమున్న కాంప్లెక్సులు; మరికొన్ని జనవరికి వస్తాయట. ఇవిగాక 'బ్యాక్ యార్డ్ పౌల్ట్రీస్' (ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసే చిన్న కోళ్ళపెంపక కేంద్రా లుండే చిన్న కేంద్రాలు. పెద్ద సముదాయాల్లో ప్రాజెక్టులో ఇచ్చిన అంకె, ఆ గ్రామంలో వున్న కేంద్రాలసంఖ్య; ఒక్కోకేంద్రంలో 50 కోళ్ళు వుంటాయి. ఇంటి ఆవరణంలోని చిన్న కేంద్రాలలో ఒక్కోదానిలో 220 కోళ్లు వుంటాయి. ఒక్క 'యూనిసెఫ్' కేంద్రాలలో మినహాయింది. ప్రభుత్వ సహాయంతో నడిచే పెద్దచిన్న కేంద్రాలలో కలిసి మొత్తం



గృహావరణంలో కోళ్ల కేంద్రాల పథకం క్రింద కాకటూరులోని ఒకకేంద్రం కప్పుకూలి, గోడ పగుళ్ళుబాసి ఎంత గందరగోళంగా ఉందో చూశారా?

పెట్టుబడిపెట్టిన బ్యాంకువాళ్ళు కలిసినట్టు మన్నారనేవార్త విన్నతర్వాత ఈ సమస్యను గూర్చి వ్రాయాలనిపించింది.

పేదవాళ్ళు, నిరుద్యోగులను, ముఖ్యంగా హరిజన గిరిజనాది పేదవారి సముద్ధరణకోసం, వారి జీవనోపాధికోసం వారిని దరిద్రరేఖనుండి పైకితీసుకురావడం కోసం ప్రభుత్వం తలపెట్టిన అనేక పథకాల్లో ఈ కోళ్ళపెంపక సముదాయాల కార్యక్రమం ఒకటి. ఇది ఉత్కృష్టమైన కార్యక్రమం; వేలు లక్షలు పెట్టుబడి అవసరమైన కార్యక్రమం. శ్రద్ధాసక్తులతో, నిజాయితీతో పెంచుకో గలిగితే గని ఇచ్చే లాభసాటి కావుసరిగదా, దివాలా తీస్తాయి. అందువల్లనే ఈ సముదాయాల పనితీరునుగూర్చి పరిశీలించవలసి వస్తున్నది

జిల్లాలో పదమూడు కోళ్ళపెంపక సముదాయాలున్నాయి. నాయుడుపేట (30), వెంకటగిరి (12), బుజబుజ

అన్నమాట) కొన్ని వున్నాయి; వీటిలో కొన్ని ప్రభుత్వ సహాయంతో నడిచేవి, కొన్ని 'యునిసెఫ్' సహాయంతో నడిచేవి వున్నాయి. కాకుటూరు, కొమరిక, నరసాపురం, కృష్ణాపట్నం, నర్తు మోపూరు, ఇందుకూరుపేట, సాతులము లూరు, ఈమూరు, దామరమడుగు- ఈ గ్రామాలలో వుండేవి ఇంటి ఆవరణంలో

1 లక్ష 50 వేల కోళ్ళు వున్నాయట; జనవరికి మరో 70 వేలు రాబోతాయట. ఈ పెద్దచిన్న కాంప్లెక్సులమీద పెట్టుబడి ఎంతో తెలుసా? ఒకకోటి యాభై లక్షల రూపాయలు; గుండెజువగిలే మొత్తం!!

పేదవాళ్ళ సంక్షేమం దృష్టితోచూస్తే ఇది పెద్దమొత్తమేమీకాదు. ఈ మొత్తం

—కొరవ 12 వ పేజీలో

నెల్లూరు లీలామహల్ (ఏ.సి.)లో

25-11-83 నుండి ఉదయం ఆటలో

రోజర్‌మూర్ (జేమ్స్‌బాండ్) నటించిన చిత్రం

గోల్డ్ చూచి ఆనందించండి.

ఉ॥ 12 గం. ఆట- శంకరాభరణము



OFF - SEASON PRICE

ALLWYN

REFRIGERATORS
(LIMITED STOCKS)

—: CONTACT :—
AUTHORISED MAIN DEALERS & SERVICE CONTRACTORS

బాబు ఎలక్ట్రానిక్స్ - కాపువీధి - నెల్లూరు ఫోన్: 4212

ఇది దేశానికే అరిష్టం!

మన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిణామాలు పరిశీలిస్తే ఇటీవలి కాలంలో మనకగ్గరగా ఉన్నవి రెండే. ఒకటి ఎన్నికలలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాకపోవడం. రెండవది ఎన్నికలలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాకపోవడం వల్ల ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు. ఈ రెండు పరిణామాలూ ఇప్పుడు మన రాష్ట్రంలో ఏర్పడ్డాయి. ఈ రెండు పరిణామాలూ ఏర్పడడానికి ముఖ్యకారణం ఒక్కటే. అది ఎన్‌.టి. రామారావు అనే వ్యక్తి. ఆయన ఒక్కడే ఈ రెండు పరిణామాలకూ కారకుడు.

ఎన్‌.టి.ఆర్‌. ఒక్కడే ఈ రెండు పరిణామాలకూ కారకుడు ఎలా అయ్యాడో అర్థం కావాలంటే ఆయన ఎన్నికలలో ఎలా గెలిచాడో, ఎలా ఓడిపోయాడో, ఎలా మళ్ళీ గెలిచాడో, ఎలా మళ్ళీ

జిల్లాలో యురేనియం నిక్షేపాలు?

నెల్లూరుజిల్లాలో యురేనియం నిక్షేపాలున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవల పార్లమెంటులో వెల్లడించారు. సందర్భవశాత్తూ తెలియడంగానీ, రాష్ట్రంలో ఎక్కడెక్కడ క్రొత్తగా భూగర్భ ఖనిజసంపద లభ్యమవుతున్నదీ తెలియజేస్తూ, మనజిల్లాలో యురేనియం దొరుకుతుందని ఆమె అన్నారని 'ఆకాశవాణి' సమాచారం. ఐతే దానిమీద ఏ పార్లమెంటుసభ్యులెవరూ వివరాలు అడిగినట్టులేదు. ఆరాటం తీరడానికి ప్రయత్నించినట్టుకూడా కనబడటంలేదు. యురేనియం ఎక్కడ దొరుకుతుంది', ఎంత దొరుకుతుంది, దాన్ని భూగర్భంనుంచి వెలికితీసేందుకు ఏమి ప్రయత్నాలు సాగుతున్నాయి. దానివల్ల నెల్లూరుజిల్లాకు కానీండి, రాష్ట్రానికి కానీండి కల్గే ప్రయోజనాలేమిటి- వగైరా ప్రశ్నలు ఎన్నటికైనా అడిగి సమాధానాలు రాబట్టవలసినవే. కానీ మన పార్లమెంటు సభ్యులకు ఇటువంటిమౌలికమైనవిషయాలలో శిరోవేదన. కాస్తలోతుకుదిగి కూలంకషంగా విషయసేకరణ చేయడం ఒంటికి సరిపడేదిగా కనబడటంలేదు. పైగా పాక్షిక ప్రధాని ఇందిరాగాంధి తెలియజేసిన సమాచారం మీద వివరణలడగాలంటే, ఎన్నిగుండెలు కావాలి?

> **పార్లమెంటులో**
> **ప్రధాని చెప్పిన**
> **పరమరహస్యం**

కారణం ఏదైతేనేమి. ఈ యురేనియం ఖనిజసంపదను గూర్చి పార్లమెంటు సభ్యులు పట్టించుకోవక పోవడముంది. మన దేశవాళీ దినపత్రికలుకూడా వివరంగా రాసిన పాపానపోలేదు. అదీ మన దౌర్భాగ్యం!

ఐతే ఇంతకూ మన జిల్లాలో యురేనియం నిక్షేపాలున్నాయన్న ప్రధాని సమాచారానికి ఆధారాలేమిటి? ఆ నిక్షేపాలు ఎక్కడెక్కడగా ఉన్నాయి; ఏ ప్రాంతాలు ఆ నిక్షేపాలతో సంపన్నమై ఉన్నాయి; వాటిని వెలికితీసేందుకు ప్రభుత్వం ఏమిప్రయత్నం చేయబోతూంది- ఇవన్నీ ప్రశ్నలు. వీటికి ఇదమిత్థంగా సమాధానాలు దొరకడం కష్టం.

అసలు యురేనియం అంటే ఏమిటన్నది మొదటిప్రశ్న. అది ఏరూపంలో దొరుకుతుందన్నది మరొకప్రశ్న. ఎందుకు, ఏవిధంగా ఉపయోగపడుతుందన్నది ఇంకొకప్రశ్న. కొన్ని పాఠకులకోసం వివరంగా వివరించి-

సాధారణంగా మైకాగనుల్లో మైకాతో పాటు మరికొన్ని ఖనిజాలుకూడా లభ్యమవుతాయి. సమ్మర్‌స్కైట్, టాంటలైట్, కొలంబైట్ వగైరాఖనిజాలుకూడా గనుల్లో తవ్వకాలలో బయటపడుతుంటాయి: కానీ వాటిని ఎవరూ అంతగా పట్టించుకోరు, నిజానికి మనం వెలికితీయగలిగాలే కానీ. ఈ భూగర్భంలో ఎంత సంపద నిక్షిప్తమైవుందో ఊహిస్తేనే ఒళ్ళుపులకరిస్తుంది. పీటమంచి బంగారందాకా. అంతా ఆ నేలతల్లి ప్రసాదించే సంపదే కదా?

మైకాగనుల్లో దొరికే రకరకాల రేడియో ఆక్టివ్ ఖనిజాలలో (Radio-active Minerals) యురేనియం ఒకటి. అదిచాలా కఠినంగాను, బరువుగాను ఉండే రసాయనిక పదార్థమట (A hard and heavy Radio-active metallic chemical element) ఐతే అది ప్రత్యేకంగా దొరకదట; మరికొన్ని ఖనిజాలలో భాగంగా ఉంటుందట. మైకాగనుల్లో ఈ ఖనిజాలు దొరికినా, వీటినిగూర్చి గమనించి యజమానులు పట్టించుకోవక పోవడానికి కారణం అవి ఏమంత వస్తురీతిగా దొరకకపోవడం ఒకటి; వాటిని వేరుపరచి తయారుచేయడం పెద్దపనికావడం మరొక కారణం, అసలు ఈ ఖనిజాలు ఎక్కడెక్కడ ఎంతెంత దొరుకుతుందీ తెలుసుకోవాలంటే సింటిలేషన్‌కౌంటర్స్ అనే పరికరాలుండాలట వాటితో పరిశోధించి నిదే ఎక్కడ ఏ ఖనిజం ఎంతఉందీ అంతు తెలియదట.

యురేనియం చాలా విలువైన ఖనిజం అంటారు. దాన్ని అణుశక్తి (Atomic Energy) సంబంధించిన పరిశోధనలలో ఎక్కువగా వినియోగిస్తారట. ఏవిధంగా ఉపయోగిస్తారు, ఎంతదాకా ఉపయోగిస్తారులంటే, అది మనలాంటివాళ్ళకు అంతుబట్టని వైజ్ఞానికశాస్త్ర రహస్యం. ఐతే న్యూక్లియర్ టెక్నాలజీలో యురేనియంకు చాలా ప్రాముఖ్యమే వున్నట్టుంది. దాని అవసరంకూడా ఎక్కువగానేవుండేటుంది

ఇంతకూ మనజిల్లాలో ఈ యురేనియం నిక్షేపాలెక్కడవున్నాయి-అంటే అదికూడా పరమరహస్యమే! అటామిక్

—కొరవ 10 వ పేజీలో

తిక్కన విజ్ఞానకేంద్రంలో గ్రంథాలయ సంస్థ పఠనమందిరం?

దక్షిణంవైపు త్వరత్వరగా పెరిగిపోతున్న నెల్లూరుటౌనుకు ఆ ప్రాంతంలో ఎక్కడా ఒక్క గ్రంథాలయంకానీ పఠనమందిరంకానీ లేకపోవడం కొరతగా వుంది. కలెక్టరు అనుమతిఇస్తే, జిల్లా కోర్టు సమీపంలోవున్న ఆం. ప్ర. రాష్ట్రావతరణ రజతోత్సవ భవనంలో జిల్లా గ్రంథాలయసంస్థ ఒక పఠనమందిరం నెలకొల్పుతుంది - అని అడిగారు జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షుడు శ్రీ రాజేంద్రప్రసాద్ 18 తేది సభలో జిల్లా కలెక్టరు కుమారి సుజాతారావుగార్ని. ఆమె తనకేమీ అభ్యంతరంలేదంటూ, ఇప్పుడందులో తిక్కన విజ్ఞానకేంద్రం వుందిగనుక ఆ కమిటీ అంగీకరిస్తే జిల్లాగ్రంథాలయసంస్థకు అప్పగిస్తామన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో మూడోరోజున సభను అధ్యక్షించిన కలెక్టరు కుమారి సుజాతారావు మరొకసూచన కూడాచేశారు- కళాక్షేత్ర ఆడిటోరియంలో ఒకగది కేటాయిస్తాము; పఠనాలయం పెట్టుకోమన్నారామె, ఇదీ మంచిసూచనే, మమ్మల్నడిగితే, ఇటు రజతోత్సవ భవనంలోనూ, అటు కళాక్షేత్ర ఆడిటోరియంలోనూ జిల్లాగ్రంథాలయసంస్థ పఠనాలయాలు ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

దర్గామిట్ట ప్రాంతానికి అందుబాటుగా కిటికీగరయాముకాదు, గ్రంథాలయమే వుండాలి. రజతోత్సవభవనం ఉదాత్తాశయంతో నిర్మించినా, అదిప్పుడు ఉపయోగపడుతున్నది ప్రాగుటోతులకు, జూదగాళ్ళకు, వ్యభిచారులకు. తిక్కన విజ్ఞానకేంద్రంవారందులో పఠనాలయం నెలకొల్పాలనుకున్నా అది సక్రమంగాజరగడంలేదు, రాత్రిళ్లు అది సకలసభ్యంతు కార్యక్రమాలకు నిలయమవుతూంది. అంత మంచిభవనాన్ని అల్లా దుర్వినియోగం కానివ్వడంకంటే, జిల్లాగ్రంథాలయసంస్థ పఠనాలయం ఏర్పరచడం మంచిదిగదా! తిక్కన విజ్ఞానకేంద్రానికి అందులోవున్న ప్రాధాన్యతకు ఏమాత్రం భంగంకలగనివ్వకుండా పఠనాలయం స్థాపించవచ్చు, అందువల్ల తిక్కన కేంద్రానికి మంచి పేరువస్తుంది; పదిమందికీ ఉపయోగపడుతుంది.

> **గ్రంథాలయ**
> **వారోత్సవాలలో**
> **ఒక సూచన**

ఇక జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు వస్తే, అనాటిసభలో 'ఆమీనా' కైతునసహాయసంపాదకులుశ్రీ వి. గోపాలకృష్ణ రాష్ట్రంలోని పురాతన గ్రంథాలయాలు, వాటిదుస్థితి; మద్రాసు, తంజావూరుసరస్వతీమహల్, లండన్ ఇండియా ఆఫీసు లైబ్రరీల్లోని తెలుగు అక్షరసంపదను మనరాష్ట్రానికి తరలించాల్సిన అవశ్యకతను, కనీసం వాటి నకళ్ళైనా సంపాదించాల్సిన అవసరంగూర్చి చెప్పారు. తర్వాత 'కళాప్రియ' అధ్యక్షురాలు చిరంజీవి అపర్ణ అనే బాలిక పాట అద్భుతంగా నృత్యంచేసింది.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను 14 తేది డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభించారు. తెలుగుపుస్తకాలకు ఆదరణ, పోషణ కరువైపోతున్నాయని; అః రచయితలకు నిరాశావహంగా వుందని ఆయన అన్నారు'

సభకు జిల్లాజడ్జి శ్రీ తారానాథ్ అధ్యక్షించారు; అడ్వొకేట్ శ్రీ పి వి రమణారెడ్డి నెహ్రూజీగూర్చి ప్రసంగించారు. సభకుముందు పుస్తకప్రదర్శనను గోపాలరెడ్డిగారు ప్రారంభించారు. గ్రంథాలయంలోని విలువైన పుస్తకాలేకాక, కొత్తవి

—కొరవ 10 పేజీలో

అయస్కాంత చికిత్స.

రక్తపుపోటు (High & Low) ఉబ్బసము (Asthma) మరియు దీర్ఘకాలపు నడుము లునొప్పులు. మోకాళ్ళనొప్పులకు, అయస్కాంత చికిత్స చేయబడును.

డా॥ నాగేశ్వరరావు, M.B.B.S.
వెంకటసుబ్బయ్య కంటి వైద్యశాల.
సుబేదారుపేటరోడ్డు-నెల్లూరు-1

Kelvinator
REFRIGERATORS



AUTHORISED STOCKIST : Phone : 5078
SALES & SERVICE
Sainathan & Company.
NELLORE - 524 001



చార్మినార్ రూఫింగ్ రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన చెక్కుచెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- చౌక అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

ASP/HACP/825/TEL

అథరైజ్డ్ స్టాకిస్ట్ : M/s. రావ్ అండ్ కుమార్
9/730, ట్రంకురోడ్డు – నెల్లూరు-524 001
ఫోను : 3198.

వెలుగులోకిరాని రెండు దారుణ ఉదంతాలు

ఎల్లమ్మ, వరియవ్వ్మ చనిపోయారా చంపబడ్డారా?

రెండు దారుణమైన ఉదంతాలు: రెండీ తీరోమా బయికుం ప్రీ: అవివరించలేని కష్టనష్టాల్నిస్తానేమో వర్ణిల్నాం. వింటు న్నారు. కాపీ ఆరవాళ్ళ ప్రాణాలే కష్టంలేకుండా పోతూంది. వినండి ఆ దారుణ వంపుకథనమ్.

తిరువళ్ళిక్కిలాకా ఎంప్పీపురంలో దాదాపు వెంకోజాంటీకట ఎల్లమ్మ అనే ఇల్లాండపోతే. ఇన్నాళ్ళు ఆ ఊళ్ళో పనిచేసి రగుంకొని. ఇప్పు డున్నట్టుండి ఠక్కున వచ్చి ది. ఎల్లమ్మ మకుటం వహించేంటికాదని; దానే పోటీ మరి ఈనేరాన్ని మోపిచేస్తారని ఆమె పోరరుడు ఆరోపిస్తున్నాడు.

ఎల్లమ్మను ఆర్థరాత్రి 12 వేది రాత్రి ఆమెభర్త చుంది తిరువళ్ళిడి హత్యచేశా డని అరెస్టిచేశారు. తిరి పతిరెడ్డికి ఎల్లమ్మ రెండోభార్య. మొదటిభార్యకు కర్ణంచేకపోగా, ఎల్లమ్మను పెండ్లి చేసుకున్నాడని; కొన్నాళ్ళకు మొదటిభార్యకు పిల్లలు లేరంతో ఆవిని మనసు మార్చి అందని; భవిష్యత్తులో ఎల్లమ్మకు, ఆమెకు పిల్లలు లేకపోతే వాళ్ళకు, ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందేమోనని అమెను కాపాడుకో మని ఆత్మహత్యచేసుకోవాలని ఆమెను ఆరోపిస్తున్నాడు. అరెస్టు ఎల్లమ్మను జిల్లాజైలులో ప్రవేశపెట్టారని అనే వెంటనే తిరుపతి

దాటిలో తిరువళ్ళిడి. ఆతను అందుబాటులో కొట్టలేదనీ, తర్వాత ఆమె శవాన్ని ఆసుపత్రిలోనే వదిలేసి వెళ్ళిపోయారని ఆయన ఫిర్యాదు.

మర్నాడు ఎల్లమ్మ అంతుచూడ టం కోసంగా తిరిగి, దాడి తో చేరిందట. శవమీద గాయాలు, గొంతు మీదిమీ గుర్తులు ఉన్నాయట. వాటి బట్టిమళ్ళీ పోస్టుమార్టం చేసినా, శవపంచాయితీ గానీ, మరే విధమైన కర్యాత్తు గానీ లేకుండానే

జిల్లావార్తలు

శవాన్ని దహనం చేయించారట

తిరువళ్ళిడిలో బిటిసుకుమ్మక్కావ దంవల్ల ఎల్లమ్మహత్య ఎమీకుమీ లేకుండా మాపిపోయిందని; దీనివెనక ఆ గ్రామానికి చెందిన ఒక తూప్పామి పలుకుబడికూడా ఉందని వారి ఆరోపణ. దీనై పమగ్రంగా దర్యాప్తు జరిపించా లని; తిరుపతిగిరి వర్కిల్ ఇన్స్పెక్టర్ను వెంటనే బదిలీ చేయించాలని నెల్లూరు హక్కుల సంఘంవారి కోరుతున్నారు.

వారి మరొక పరిశీలనకూడా వెల్లడిస్తు న్నారు. ఎరికొల్లు గ్రామంలో ఐదు సంవత్సరం కిందట శుక్లారెడ్డి అనే యువకుడ్డి దారుణంగా హత్యచేసి దానిలో వడేశారట. అయువకుడు ఆగ్రామంలో మరోదళ అనే యువతిని ప్రేమించాడనీ; ఆమె పెద్దలకిది ఇష్టంలేక వారే ఆపని చేశారనీ; ఈ హత్యలోనూ ఆ తూప్పామి పాత్ర ఉందనీ ఆరోపిస్తున్నారు.

ఈ ఆరోపణల్లోని నిజానిజాలేమిటో మాకుతెలియదు; లోతుగా విచారించే అవకాశమూలేదు. ఎల్లమ్మ హత్యను పోలీసులు మాపిచేయటమే నిజమైతే, అంత కంటే దారుణం మరొకటిలేదు. ఉన్న తాధికారులు నిష్పాక్షికంగా విచారణజరిపి ఇకనైనా నిజానిజాలను తేల్చవలసిందిగా కోరుతున్నాము.

o o o

కోటనమిలికిచెందిన కుమారి కె. మరియమ్మ (38) అనే ఉపాధ్యాయిని ఈ నెల 14 వేది మంటించివేయబడింది. ఆమె బ్రతకలేదు, చంపబడిందని ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్వారి ఆరోపణ వారు చెప్పేకాకుండా హృదయ విదారకంగా వున్నాయి. వరకోనుసంవత్సరాలసర్వీసు వోయబడి ఆమెకు ఐతే జీతంమాత్రం గ్రాట్యుటీమాటిరి రూ 81 లేనట! మూడు పార్టీల దీపర్ల జీతాలస్కేళ్ళు పెంచివా, ఆమెజీతంమాత్రం పేసుగొంగరి పేసిన

—కొరవ 7 వ పేజీలో

ఉన్నమాట

★ కమీషనర్ రామచంద్రారెడ్డి వలలో చిక్కుకునే చేపా?

★ నెల్లూరు అనిశ్చాస ఆర్భాటం ఈరోజు కొత్తేముంది?

మాజీ నెల్లూరు మునిసిపల్ కమీషనర్ అరిగింది. ఏబాడు పొరుగు ఊరున్నువరు. ప్రస్తుతం ఏబాడు కమీషనరుగా వచ్చరిపెట్టడానికి ఇష్టపడలేదట. అంటే ఆయన అంత సాప్టుంట్ అన్నమాట. ఎందువల్లనో ఆ జనరంజక నెల్లూరులో పొందలేక పోయారు. ఏ ఊరు కు నెల్లూరుకు వుండేతేడా అటినేమో:

రామచంద్రారెడ్డిగారిలో ఒక నేర్పు వుంది. వచ్చినవాళ్ళను వచ్చినట్లు; ఇక తనఆటది నిశ్శబ్దంగా, నిర్వ

యధార్థవాది

యంగా సాగిపుతుంటారు. నెల్లూరులో ఆయన అడేవాడిలేడాడు, అధికారకార్యం చేస్తే. ఇంకెవరేమనుకున్నా. ఏమి చెడి రించినా యిబ్బందిలేదుగదా: నెల్లూరులో ఆయనస్థాయిలో కొవ్వి లేదు: ఆయ వే కాజు. ఆయనే మంత్రి; ఆయనే వర్క వ్యం. అందువల్లనే ఆయనకత్తికి ఎదురు లేకుండా జరిగిపోయింది: నిదుపోదోపిడి సాగిపోయింది. ఆ య వ ఎంతధైర్య వం తుడు. సాహసవంతుడనంతే.

—కొరవ 7 పేజీలో

నివాళులు



పూజ్యులు, మా ఆశాజ్యోతి

ముఖం వెంకటసుబ్బయ్యగారు

(సెక్రటరీ, నెల్లూరు ఏ. సి హోల్సేల్ విజటుబుల్ మార్కెట్ ఆసోసియేషన్ – నెల్లూరు.

16-11-1983 తేది మమ్మల్ని దుఃఖసాగరములో ముంచి పరమపదించినారు వారికి

మా భక్తిపూర్వక నివాళులు

వారి పెద్ద ఖర్మ **26-11-83** తేది నెల్లూరు చిన్నబజారు, పణతులవారి వీధిలో స్వగృహమున జరుగును.

శ్రీమతి ముఖం రోశమ్మ (భార్య)

కుమార్తెలు	అల్లుళ్ళు	కుమారులు	కోడలు
డా॥ బస్వా సుబ్బలక్ష్మి మున్సివల్ కొమ్మిం	సురేష్‌బాబు ఎం.కామ్.	ముఖం వాగేశ్వరరావు	కినమ్మ
కె. వాగమ్మ బి.కామ్.	పెంచలయ్య	ముఖం సాయికుమార్	
బి. సుజాత బి.కామ్.	సుధాకరబాబు బి.కామ్.	ముఖం సాయిరామ్	
		ముఖం సాయి లక్ష్మణ్	
		ముఖం సాయికృష్ణ	

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

చక్కెర ఫ్యాక్టరీ ఎం. డి.

కోవూరు చక్కెరఫ్యాక్టరీ ఎం. డి. గా జాయింట్ కలెక్టరు శ్రీ జి. వి. ఆర్. కృష్ణారావును నియమిస్తూ ప్రభుత్వం వుత్తరువు చేసింది. నెలాఖరుకు రిటైరయ్యే తోటి అధికారుడికి కూడా ఆ పదవిని అప్పగించటంలో ఆయన దార్శనికతను చూపుతున్నట్లుంది. ఒకరోజేనే కాక ఉంటారేమో తెలియదు.

ప్రత్యేకమైన ఎం. డి. నియామకం లేక ఫ్యాక్టరీ ఈపాటికే దెబ్బతిని పోయింది. సీజను ప్రారంభం కాబోతున్న ఈ సమయంలోనైనా ప్రత్యేక ఎం. డి. ని నియమించకుండా తాత్కాలిక ఏర్పాటే గావించడం శోచనీయం.

పిల్లల ఆస్పత్రి

గత ఒకటిన్నర సంవత్సరాలుగా అమెరికా ఆస్పత్రిలో పిల్లల డాక్టరుగా పనిచేసిన డాక్టర్ పి. రామదాస్‌ను ప్రభుత్వ పిల్లల ఆస్పత్రి డాక్టరుగా నియమించారు. డాక్టర్ వి. శ్రీనివాసులురెడ్డి హయాంలో ఈ ఆస్పత్రి ఎంతో ఆకర్షణీయంగా వుండేది. ఆనాటి ఆధునికస్థితి పాడైంది. రామదాస్‌గారు దాన్ని పూర్వస్థితికి తీసుకురావాలని మా కోర్కె.

వలలో చిక్కిన మునిసిపల్ తిమింగలాలు!

రెండు మునిసిపల్ తిమింగలాలు అవినీతి నిరోధకశాఖవారి వలలో పడ్డాయి. ఒకరు- నెల్లూరు మునిసిపాలిటీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఎస్. బర్సారెడ్డి: మరొకరు- తిరుపతి మునిసిపల్ ఇంజనీరింగ్ సూపర్‌వైజార్ మేదా రామిరెడ్డి.

బర్సారెడ్డి రు.600 జీతంతో ఎస్.ఎం. ఆర్‌గా జీవితం ప్రారంభించి, ఇప్పుడు తొమ్మిదిలక్షలరూపాయలఆస్తి సంపాదించాడట. అతని ఇంటిమీద ఎసి బి వారు 22వతేది దాడిచేసి ఇళ్ళు, ఇళ్ళస్థలాల పత్రాలు, వడ్డీవ్యాపారానికి సంబంధించిన ప్రామిసరీనోట్లు, కాసు స్వాధీనం చేసుకున్నారు.

మేదా రామిరెడ్డికూడా నెల్లూరే. చాలాకాలం మనమునిసిపాలిటీలో పనిచేసి, ఇటీవలనే తిరుపతికి బదిలీ అయ్యాడట. తిరుపతిలో అతని ఇంటిమీద ఎసి బి దాడిచేసి నెల్లూరులోని ఐదుభవనాలకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు పిక్సెడ్‌డిపాజిట్లు, బంగారునగలు, రు.711 నేలకు వగైరా ఆస్తి పాస్తులు స్వాధీనంచేసుకున్నారు. దాదాపు 15 లక్షల రూపాయల ఆస్తి ఉంటుందని అంచనావేశారు. తక్కువేం!

మునిసిపాలిటీకి సంబంధించి ఈ రెండూ తిమింగలాలే అయినా, వీటిని మించిన తిమి తిమింగలాలు ఇంకా ఎన్నో ఉన్నాయి; ఎసి బి వారు కన్ను తెరవాల్సేకానీ ఎంతమంది ఆసాములు దొరకరు!

వి. ఆర్. హైస్కూలు ఆవరణంలో

DOG SHOW

నెల్లూరు జిల్లా

పెంపుడు కుక్కల ప్రదర్శన

నెల్లూరు జిల్లాలో మొదటిసారిగా పెంపుడుకుక్కల ప్రదర్శన 27-11-83 తేది ఆదివారం ఉ. 11 గం. నుండి సా. 5 గం వరకు నెల్లూరు వి. ఆర్. హైస్కూలు ఆవరణలో జరుపబడును. పెంపుడు కుక్కల యజమానులు తమ కుక్కలను ప్రదర్శనలో వుంచి ఆకర్షణీయమైన బహుమతులు పొందండి.

ప్రదర్శనలో పాల్గొనుటకు తగు రిజిస్ట్రేషను పాతములు. ఇతర వివరములు నెల్లూరు పశువుల ఆస్పత్రి డాక్టర్‌గారి వద్ద నుండి పొందవచ్చును.

PHONE : 3637 -నెల్లూరుజిల్లా డాగ్ షో కమిటీ

ఓటరు మహాశయులకు విజ్ఞప్తి!

అయ్యా,

నేను శ్రీ పాండురంగ అన్నదాన సమాజమునకు ఆదివారం 27-11-83 తేదిన జరుగుకున్న యెన్నికలలో పాలకవర్గ సభ్యుడుగా పోటీచేయుచున్నాను. సభ్యు శ్రీ పాండురంగ అన్నదాన సమాజాభివృద్ధికి నాశక్తికొలదె కృషిచేయగలనని విన్నవించుకొంటూ మీ పవిత్రమైన ఓటును వరుస నెంబరు 23 పైన వేసి నన్ను గెలిపించ ప్రార్థన.

23 నెంబరుపై మీ ఓటుముద్ర వేయ ప్రార్థన

ఇట్లు, మీ విధేయుడు

ప్రత్తి నరసింహులు శెట్టి

సాయినాథా అండ్ కో..

ట్రంకురోడ్డు :: నెల్లూరు-524 001

ఖైదీ మరణం
అధికారుల నిర్లక్ష్యం?

వేమనగోపి (28) అనే ఖైదీ 19తేది పెద్దాస్పత్రిలో చనిపోయాడు. అతను జైలు అధికారుల నిర్లక్ష్యంవల్ల చనిపోయాడని; సకాలంలో వైద్యసహాయం అందించక పోవటంవల్ల చనిపోయాడని అతని బంధువులు ఆరోపిస్తున్నారు.

గోపి శ్రీనివాస అగ్రహారంలో సైకిల్ షాపు యజమానిఅట. సైకిల్ దొంగతనంలో అతనికి మూడునెలలు శిక్షవిధించారట; అక్టోబరు 4 తేదిన ఆ శిక్షను జిల్లాకోర్టు ఖాయపర్చటంతో అతన్ని జైల్లోపెట్టారట. ఈనెల 17 తేదిసాయంకాలం అతను తలనొప్పిగావుందని తలతిరుగుతూందని జైలు అధికారులకు చెప్పుకున్నాడట. ఐతే అధికారులేవీ పట్టించుకోలేదని. మర్నాడు తలనొప్పి ఎక్కువకావడమేకాక. జ్వరంవస్తున్నా నిర్లక్ష్యంచేశారని అంటున్నారు. 18 తేది విప్పరావడంతో, అప్పుడుజైలుఅధికార్లు అతన్ని ఆదరాబాదరా పెద్దాస్పత్రికి తరలించినట్లున్నారు

పెద్దాస్పత్రికి చేర్చేవరికే అతను స్పృహకోల్పోయి, ప్రమాదస్థితిలోవున్నాడట. డాక్టర్లు మెనింజైటిస్ (మెదడు వ్యాధి) అని తేల్చారు; అర్ధాత్రే అతను చనిపోయాడు. మర్నాడు శవపంచాయితీ తతంగం 18 మంది సాయంకాలం జరిగించట. ఐదుతర్వాత పోస్టుమార్టమ్‌చేయనికాంట్లే, ఆమర్నాడుపోస్టుమార్టంచేసి, శవాన్ని బంధువులకు అప్పగించారట. అంటే మనిషిప్రాణంపోయిన ఒకటిన్నరరోజు తర్వాత శవాన్ని బంధువులకు ఇచ్చారన్నమాట.

జైల్లో సరైన వైద్యసహాయం చేయక పోవడం ఒకటి; శవాన్ని ఆలస్యంగా ఇవ్వడం ఒకటి. ఇవిరెండూకాక శవం కనుగుడ్లు లేదనికూడా బంధువులు అంటున్నారు. హస్పిటల్ అధికారులనడిగితే ఆవిషయం తమకు తెలియదంటూ, బహుశా పోస్టుమార్టంషెడ్డులో ఎలుకలు కొట్టేసివుండవచ్చు నంటున్నారు. ఎలుకలు కొట్టెయ్యడంకాదు, కావాలని ఎత్తుకొనిపోయి వుంటారని మరికొందరంటారు. ఏదైతేనేమి; మనిషి సజీవంగానేగాక, నిర్జీవంగాకూడా నిర్లక్ష్యానికి గురయ్యాడని తేలుతూంది. ఖైదీ కాబట్టి తగినచికిత్సజరగలేదని అతని బంధువుల ఆరోపణ; తేల్చాల్సింతంతా చేశామని డాక్టర్ల వివరణ.

నిజానిజాలు దర్యాప్తులోకాని తేలవు: ఐతే వారు అనేటుంటే సకాలంలో తగినవైద్యం చేసివుంటే మెనింజైటిస్ [illegible] దర్యాప్తు చేయించడం అవసరం. అదే కాక: అతని కనుగుడ్లు ఏమైనాయీకూడా విచారించాలి. ఇంత నిర్లక్ష్యం. జైల్లో, ఆస్పత్రిలో —సహించరాని విషయం.

అమ్మాయి ఏమైంది?

వి. ఆర్. మహిళా కాలేజి ఇంటర్ విద్యార్థిని ఉషారాణి అలియాస్ బుజ్జెమ్మ (17) 19 తేదినుంచి కనపడటం లేదంటూ ఆమె తండ్రి, మూలాపేటవాసి నాగేంద్రయ్య పోలీసులకు రిపోర్టుచేశాడు. 19తేదీ కాలేజి కని చెప్పి ఇంటినుంచి బయల్దేరింది; అంతే మళ్ళీ తిరిగి రాలేదు; ఎంత గాలించినా ఎక్కడా కనపడ లేదట.

ఎవరైనా ఎత్తుకపోయారా; లేక బుజ్జెమ్మ ఏబుజ్జోడినైనా ప్రేమించి రహస్యంగా అతనితో వెళ్ళిందా? తెలియాల్సి ఉంటుంది.

వెంకటగిరి బ్యాంకులో దొంగనోట్లు!

వెంకటగిరి స్టేట్‌బ్యాంకులో 21 తేది వందరూపాయల దొంగనోట్లు బొమ్మిడి బయటపడ్డాయి. గాజులపల్లెకు చెందిన కావరం రంగనాథం బ్యాంకులో మూడువేలకు డిమాండ్‌డ్రాఫ్ట్ కావాలని నూరురూపాయలనోట్లు ఇచ్చాడట. క్యాషియర్ డబ్బు లెక్కపెట్టటంలో బొమ్మిడి దొంగనోట్లు బయటపడ్డాయట. పోలీసులకు ఫిర్యాదుచేశారు.

రంగనాథం చాకలిపని చేసేవాడట. వరకట్నంకోసం డబ్బు డిపాజిట్ చేయడానికి పొదలకూరు గొల్లపల్లిలో సాకి వీరరాఘవయ్య అనేఆయనవద్ద మూడువేలు అప్పు తెచ్చి, ఆమొత్తం అట్నే బ్యాంకులో చెల్లించాడట. వీరరాఘవయ్యవద్దకు ఈ దొంగనోట్లుఎట్లావచ్చాయయ్యాంటే అతను మద్రాసులో ఒక ఆసామికి గొర్రెలు అమ్మగా, అతను అన్నీ వందరూపాయల నోట్లు ఇచ్చాడట. స్టేట్‌బ్యాంకులో దొంగనోట్లు బయటపడిన తర్వాత, వీరరాఘవయ్య మద్రాసు పోయి నోట్లు ఇచ్చిన ఆసామికోసం వెతకగా, వాడికి దొరకలేదట. ఇలాగే మరో 12 దొంగనోట్లు దొరికాయట. ఆ మద్రాసు వ్యాపారి ఎవరో నూరింటి నుర్పుంటాడో చేసినట్లున్నారు పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

సంతాపం

విజయనగరమున, నమస్తుకనే శ్రీ టి. ఎస్. ఎ. నారిశెట్టైన శ్రీ వంగల్లు రాజశేఖరరెడ్డి 19 తేది దివంగతులైనారు. ఆయన ఇటీవల క్యాన్సర్‌తో బాధలు అస్వస్థులుగా వుండినారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు.

రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ నాయకుడు స్వర్గీయ బేజవాడ సుబ్బరామిరెడ్డి అల్లుడు రిటైరైనతర్వాత అంతకు అధికారపదవులకు ఆయన ఏటీంలో స్థిరపడకుండా, స్వగ్రామమైన బుచ్చిలోనే ఆ పాత ఇంట్లోనే వుండడం. ఆయన నిజాయితీకి నిరాడంబరతకు నిదర్శనం.

° ° °

నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్ డాక్టర్ జి. సుబ్బలక్ష్మి తండ్రి, ఎ. సి. హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ముక్కం వెంకట సుబ్బయ్య (86) 18 తేది మరణించారు. ముగ్గురు కుమార్తెలు, ఐదుమంది కుమారులు వున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పుట్టి		1800-00
బి.ఆర్. 20	..	1850-00
బి.ఇ.టి. 2508	..	1800-00
వేరుసెనగకాయ	10 కే. జి.	45-00

కావలెను

ఫోటోగ్రఫీ, డ్రాయింగ్ అనుభవముగలవారు ఒక ఎంట్రాయిడ్ ఇండస్ట్రీలో టెక్నికల్ అసిస్టెంటుగా పనిచేయుటకు కావలెను. ఈక్రింది చిరునామాకు దరఖాస్తులు పదిహేను రోజులలోగా కోరబడుచున్నవి.

బాక్సు నంబరు 350

జమీన్‌రైతు — నెల్లూరు

ఆహ్లాదకరమైన విశ్రాంతి భవనంలో

ఆనందాన్ని కలిగించే వంటకాలు!

నూతన యాజమాన్యంలో

అనుభవజ్ఞులైన పనివారలతో

ప్రజల రుచులకనుగుణంగా

హోటల్ సింహపురి

రెస్టారెంట్ A/C

రైల్వేస్టేషన్‌రోడ్డు — నెల్లూరు

ఫోన్ : 4671

జిల్లా వార్తలు

(5 వ పేజి తరువాయి)

ల్లోలనే అన్నట్లుండిపోయిందట. తనతో పాటు సర్వీసున్న టీచర్లు నెలకు రూ 800 లు జీతం సంపాదించుకుంటే, ఆమె పాపం ఆ రూ 81 లతోనే దుర్భరజీవితం గడుపుతూ వచ్చింది; జీవితం కొంతకాలంగా ఆమె రోగగ్రస్తి, సంసారంపాగక, మానసికంగా శారీరకంగా శోకముగురై చిక్కిశల్యమై పోయిందని; తనకు సరైన వైద్యసహాయానికూడా గతిలేక దారుణపరిస్థితుల్లో చనిపోయిందని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

ఇందులోని నిజానిజాలుకూడా పూర్తిగా తెలియవు. పదిహేనుసంవత్సరాలుగా మతియన్నజీతం ఎందుకూరాకుండా లేకుండాపోవడానికి కారణ మేమిటో తెలియదు. పేస్కేళ్ళలో ఆమె జీతం నిర్ణయించడం ఎందుకు జరగలేదో తెలియదు. అసలుంచుట్టూ కాలికి బలపం కట్టుకొని తిరిగినా ఆ మొద్దబారిన వ్యవస్థ కదలలేకపోయిందని ఉపాధ్యాయ వర్గం అంటున్నారు. ఇది వాస్తవమే అయితే, ప్రభుత్వయంత్రాంగపు కరకు కోరల క్రింద ఆ అభాగ్యురాలు నలిగి నాశనమైపోయిందనే అనుకోవాలి; అధికారుల నిర్లక్ష్యానికి, నిర్దాక్షిణ్యతకు, రెడ్‌టేపిజానికి ఆ నిరుపేదరాలు నిస్సహాయంగా బలి అయిపోయిందనే అనుకోవాలి.

ఇంతటి దారుణానికి కారకులెవ్వరు? ఎవరి అలక్ష్యానికి అలసత్వానికి ఆమె నిండుప్రాణం ఆహుతయ్యింది? ఎవరి అమానుషంవల్ల ఆమె నిండుజీవితం బుగ్గిపాలైంది? నిష్పక్షికంగా విచారణ జరిపించి, దోషులను నిర్ణయించాల్సిన విషయమిది. కలెక్టరు సుబ్బారావుగారు తగిన తక్షణ చర్య వెంటనే జరిపిస్తారని; దోషులను నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తారని ఆశిస్తున్నాము.

కావలి దొంగతనాలు

కావలి రైల్వేస్టేషన్‌లో దొంగతనాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ప్లాట్‌ఫారంమీద కాదుకొని వుండేది: రైలు కదిలిపోతున్నసమయంలో ప్రయాణీకుల మెడల్లోని బంగారు గొలుసులు తెంపుకొని ఉడాయించేసేది. ఇదీ వరుస. 7 తేది రాత్రి తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఒక యువతి మెడలోని ఐదుసవర్ల గొలుసు తెంపుకొని పారిపోయారట. మళ్ళీ మొన్న 14 తేది రాత్రి అకస్మాత్తుగా ఒక యువతి మెడలో వి ఐదుసవర్ల బంగారు గొలుసు లాక్కొనిపోయారట. శారీరికంగా వున్నా, దొంగతనాలు మాత్రం నిరాటంకంగా సాగిపోతున్నాయి. ఇక సాయుధ పోలీసుదళం ఎందుకు- అలంకారానికా, ఆర్భాటానికా?

నాయుడుపాళెం దీపాలు

కోవూరు తాలూకా నాయుడుపాళెంలో వదిసెంటూ వీధిదీపాలు వెలగడంలేదట; కొన్ని ఉన్నా వెలుగు రావడంలేదట, పంచాయితీకి డబ్బులేదు: ఇంటి పన్ను వసూలుచేసి వీధిదీపాలు వేయిస్తానని సర్పంచ్ చెప్పారని; ఇంటి పన్ను వసూలుచేసినా దీపాలు వేయించలేదని పంచాయితీసభ్యుడు ఎం. రామమోహన్ రెడ్డి రాస్తున్నారు. పంచాయితీడబ్బు ఏమైపోయిందో విచారించాలనికూడా ఆయన కోరుతున్నారు. ఏమైపోయింది?

గుడ్లవల్లూరు ఖండన

వింజమూరుతాలూకా గుడ్లవల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంతో నిధుల స్వాహా అవుతున్నాయని, రైతులకు సహాయకారిగాలేదని కొంతమంది సర్పంచ్‌లు చేసిన ఆరోపణ నిరాధారమైనదని, అధ్యక్షుడు ఒక ప్రకటనచేశారు. ఆరోపణలు రుజువుచేస్తే తనపదవికి రాజీనామా ఇస్తానని; రుజువుచేయలేకపోతే వాళ్ళు రాజీనామా చేయాలని అంటున్నారు.

సాయిపేట గ్రామనౌకర్లగోడు

వింజమూరు తాలూకా సాయిపేట గ్రామనౌకర్లకు మూడేళ్ళుగా జీతాలివ్వలేదట. సాయిపేట వింజమూరుకు 30 కి.మీ. దూరం గ్రామనౌకర్లకేవిన్యాయముడుపుగానీ దకపు నిద్దురకుగానీ వింజమూరు వెళ్ళివస్తుంటారు. ఒకసారి వెళ్ళి రావాలంటే రూ. 16 లు ఖర్చు. కాని జీతం మాత్రం యివ్వరట.

పేదవాళ్ళు; జీతాలివ్వకుంటే ఎట్లాబతుకుతారు?

అపీ-ఇపీ

రాపూరు సమితిలో తీవరుగా పనిచేసి ఏప్రిలులో రిటైరైన శ్రీ కె. శీనయ్యకు ఇంతవరకూ పెన్షన్, ప్యామిలీ పెన్షన్ వగైరాలు మొత్తాలు చెల్లించలేదట. సమితి ఆఫీసుచుట్టూ తిరుగుతుంటే, 'సిబ్బంది చాలకలేదు: వస్తే మేమేమంపు తాము' అని చెప్తారటకాపీ. ఇంతవరకు పంపలేదని ఆయన మొరపెట్టుకుంటున్నారు.

-నె.జి. పికికల్ ఎద్యుకేషనాసంఘం ఎన్నికలు 20 తేది జరిగాయి. శ్రీ బి. రవిశేఖరరెడ్డి అధ్యక్షులుగా శ్రీ కె. ఈశ్వర రెడ్డి, శ్రీమతి కె. లీలమ్మ ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎ. కొండలరాయుడు కార్యదర్శిగా: శ్రీ ఎ. రాధాకృష్ణయ్య, శ్రీ ఎ. పీరసాహెబ్ ఉపకార్యదర్శులుగా: శ్రీ కె. మాలకొండయ్య కోశాధికారిగా: శ్రీ కె. డి. సుందరరావు నిర్వాహక కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ఎక్కడున్నా అధికార ముఖ్యులను బుట్టలో వేసుకుంటాడనన్నారు కదా. దానికి ఒక సాక్ష్యం జ్ఞాపకానికొస్తున్నది. ఒక కమిటీ పర్యటన సందర్భంలో ఏలూరు ఎం.ఎల్.ఎ. నెల్లూరు వచ్చారు. అప్పుడు రామచంద్రారెడ్డిగారు వారిని వెంటబెట్టుకొని తదితర ఏర్పాట్లకో తిరిగిచేశారనుకోండి: ఏలూరులో ఆయన పాపులారిటీకోని రహస్యం అదేనేమో ననుకున్నాడు ఈయుధార్థవాది. నెల్లూరులో కూడా ముఖ్యులందర్నీ ముఖ్యం చేసుకో గలిగాడుగాని, ప్రజలకు ముఖ్యం కాలేక పోయారు.

రామచంద్రారెడ్డిగారు రాజకీయవాదు లనేగారు. పాత్రికేయులనుకూడా ప్రత్యేకంగానే చూసుకుంటారు. అంటే డబ్బుతో కొంటారనికాదు; వాళ్ళు ఏమడిగినా సరే నంటారు. అందువల్లనే పాత్రికేయులు కూడా ఆయన విషయం అంత పట్టించుకునే వారుకారు. నెల్లూరులో జర్నలిస్టుల కాలనీకి మంచిదారులోర్లు, సీదివనతి. బ్యాక్‌లైట్లకాంతి అమరినాయంటే రామచంద్రారెడ్డికి జర్నలిస్టులమీద వున్న ప్రేమాభిమానాలే కారణం:

నెల్లూరు. గుంటూరు, ఏలూరు, వగైరాచోట్ల రామచంద్రారెడ్డి. ఆయన ఇలాకావారి ఇంట్లమీద ఏ.ఎ.బి. దాడి జరిగిందంటే, పాతసంగతులు జ్ఞాపకానికి వస్తున్నాయి. అంతవరకే: కాని, అన్నిచేపలవలలో చిక్కుకోవు: కొన్నివలలో వసికూడా ఎగిరిపోతుంటాయి గదా!

మునిసిపల్

రాజకీయాలు

నెల్లూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ మాలకొండయ్యను ఎట్లయినాదించి, గంగయ్యగార్ని గద్దెక్కించాలని వైస్‌చైర్మన్ విశ్వప్రయత్నం చేస్తున్నారట. తెలుగుదేశం హైకమాండు చేత గట్టిఆదేశం యిప్పించడానికి హైదరాబాదులో మకాం వేసివున్నాడని ట్రంకురోడ్డుకో పుకారు.

ఎత్తులు, పైఎత్తులు చిరకాలాన్నుంచి జరుగుతున్నవే. మనం చూస్తున్నదే. కూతల అర్భాటంతప్ప కున్నలో విత్తులు లేవంటారే, ఈవిశ్వాసఅవిశ్వాసాల ఆర్భాటాలుకూడా ఆవిధంగానే వుంటున్నాయి. పాపం, ఒకనాటికీ ఏదేకానందుని ఆశలు నెరవేరతంలేదు. ఆతనిశ్రమ సానుభూతికి అర్హమైనదనే చెప్పాలి.

నెల్లూరు చేర్మెనా అభ్యర్థులుగా అర్హత గల్గినవారు ఇద్దరే. గిరిజన రిజర్వుడు కాబట్టి: మాలకొండయ్య కాకుంటే గంగయ్య. గంగయ్య కాకుంటే మాలకొండయ్య. ఇద్దరూ స్వతంత్ర ప్రతిపత్తిలేనివారే! అయితే ఒక ముఖ్యమైనతేడా. మాలకొండయ్య విద్యావంతుడు, పరిపాలనానుభవం కల్గినవాడు: ఒకరి ఆదేశంమీద, ఒత్తిడిమీద పాలన చేయవలసివచ్చినా, తప్పు చేయవలసివచ్చినా తెలిసి సంతకం పెడతాడు. గంగయ్య కేవలం కీలుబొమ్మగా. కళ్ళు మూసుకొని ముద్రవేయవలసివుంటుంది. అంతే తేడా: లేకుంటే ఇద్దరిలో అధిక్యతలు ఎన్నవలసిన అవసరం వుండదు. అందువల్లనే చదువుకున్నవారుకూడా ఇద్దరిలో మాలకొండయ్యను 'ప్రిఫర్' చేస్తారు. మునిసిపల్ రాజకీయాలలో మునిగితేలేవారి వంకర వేదేవనుకోండి:

ఈ 'యథార్థవాది', ఇటీవల వెనుకబడ్డారు. నెల్లూరు మునిసిపాలిటీలోకూడా శ్రీనివాసులురెడ్డి వర్గమంటూ ఒకటివుందా? అసలు వ్యతిరేకవర్గమంటూ శ్రీనివాసులు రెడ్డి భగ్గంగా సమర్ధించుకుంటున్నా? ఏదిఏమైనా ఎవరైనా పదవికోసం పార్టీ మారితేమాత్రం ఓ అనుకోవలని వస్తుంది.

ఉన్నమాట

(6 పేజి తరువాయి)

కౌన్సిల్ ఎన్నికలు జరగనుండగా, మునిసిపల్ బడానాయకులు అనేకమైన పనులు పెండింగ్లలో వేశారు; జరగవలసినవాటు). అపకారం చేయ గలిగినవాళ్ళు ఉపకారాన్ని చేసుకున్న తర్వాత ఇకముందు ఎందుకు భారతు చేయాలి? అదీ అతని భరోసా!

దేవరాయ ఏజెన్సీస్

పొగతోట నెల్లూరు
ఫోన్ 4343

రాశి సిమెంట్

హోల్‌సేల్ విక్రయందారులు

సిమెంటు పైపులు
లభ్యమగును

ఎ. శ్రీనివాసులురెడ్డి
24/1740 బ్రహ్మానందపురం
దర్గామిట్ట-నెల్లూరు.



శ్రీ పాండురంగ అన్నదానసమాజ

ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

నేను మన సమాజమునకు 27-11-83 తేది జరుగు పాలకవర్గ సభ్యుల ఎన్నికలలో పోటీచేయుచున్నాను.

18 నంబరుపై

మీ ఓటు ముద్రవేసి

నన్ను గెలిపించ ప్రార్థన.

పాదర్తి బాలసుబ్రహ్మణ్యం (బాలు)
S/o. ముత్యాలరెడ్డి
శివనార & కంపెనీ - నెల్లూరు.
ఫోన్ : 3792

కంట్రాక్టర్లకు అవకాశము

సర్వప్రదేశ్‌లో పని కాంట్రాక్టులు చేయుటకు ఉత్సాహము, సామర్థ్యముగల కంట్రాక్టర్లు కావలయును, మరియు అనుభవముగల సైట్ ఇంజనీరు, యేజంట్లు కావలయును.

పూర్తి వివరములకు :

28-11-1983, 29-11-1983 తేదీలలో యీ దిగువ అడ్రసు యివ్వినవారిని కలుసుకొనవలెను.

Head Office :

M. S. CHOWDARY
Door No. 24/2083 C.
Dargamitta, Near Ambuja Motor Works
NELLORE TOWN. - A.P.
Phone No. 5341.

స్వతంత్రముగా చేయదలచుకున్నవారికి ఆకర్షణీయమైన రేట్లలో పనులు యిప్పించు చేయబడును. ప్రస్తుతము మావద్ద ఇవ్వబడు రెడీగావున్న పనుల

వివరములు— I. Earth Work.

1. SOIL RATE Rs. 300/- (Per 10 Cu.)
2. D. R. and S. R. Rs. 300/- (Per 10 Cu.)

పని విలువ 25 లక్షలు

LEAD — 100 METRES

II Rock Excavation and Metal Concrete

పని విలువ 1 కోటి, 50 లక్షలు

పోను ద్వారా సంప్రదించుటకు :

Branch Office Addresses :

M. S. CHOWDARY,
M. S. C. Constructions – A Class Contractor
C/o Ambar Lodge, Alos Jinoma Compound,
Chhindhwara M. P. (Phone: 611)

2 Camp: M. S. CHOWDARY
Kanhargaon Tank Project – Chhindhwara – M. P.

3. (Phone No. 611)

M. S. CHOWDARY
Upper Wainganga Project
Via) Chhapara – Seoni (Dist.) M. P.

టెలివిజన్ మెకానిక్ కాదలచుకొన్నారా?

త్వరలో నెల్లూరులో టి వి మైక్రోవేవ్ రిలేస్టేషన్ స్థాపించబడనున్నది. వేలాది కొత్త టి వి అమ్మకాలు జరుగుతాయి. కావున టి వి మెకానిక్‌ల డిమాండ్ వృద్ధిలో వుండబోవు.

3 నెలల స్వల్పకాల ప్రాక్టికల్ టి. వి. రిపేరింగ్ శిక్షణా తరగతులు

ప్రారంభించబడుతోంది–


అర్హత : S. S. C. పాస్/ఫెయిల్ అయినవారు, I T. I. లో చదివి ఉద్యోగం లేనివారు, రేడియో లేదా టి. వి. రిపేరు రానివారు.

ముఖ్యగమనిక : ఉద్యోగస్థులకు, విద్యార్థులకు వీలుగా కోర్సు టైమింగ్స్ వుండును. ప్రాక్టికల్స్ ఇంటెన్సివ్. స్వంత వర్క్‌షాప్ పెట్టదల్చుకొన్నవారికి అనువుగా శిక్షణ ఇవ్వబడును. మీ పేర్లు డిసెంబరు 16 లోగా రిజిష్టరు చేసుకోవలెను.

వివరములకు : ఫోన్ : 6795

డిజిటాల్ డేటా కార్పొరేషన్
పోలీస్ ఆఫీసర్ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రం ఎదురుగా, దర్గా మిట్ట, నెల్లూరు

డిజిటాల్ టెక్నో విజన్
డి. టి ఓ. ఆఫీస్ ఎదురుగా శీలామహల్ దగ్గర నెల్లూరు



నెల్లూరులో జెమినీ సర్కస్
డిసెంబరు 2 తేది నుండి 16 రోజులు మాత్రమే

చాలాసంవత్సరాల తర్వాత మద్రాసుకు వెళ్ళే దారిలో నెల్లూరులో ప్రదర్శన ప్రారంభిస్తున్నది. ఈ సర్కస్‌లో యిది వరకు చూడని, మరే సర్కస్ కంపెనీ ప్రదర్శించని ఆకర్షణలెన్నో వున్నాయి. చిన్న పిల్లలకోసం ప్రత్యేకంగా

చింపాంజీ (అడవి మనిషి)

విచిత్ర విచిత్ర విన్యాసాలు ఇందులో వున్నాయి.
(చింపాంజి ఒక్క జెమిని సర్కస్‌లోనే వుంది)

పులులు, సింహాలు, ఏనుగులు ఇతర జంతువులతోపాటు కడుపుబ్బనవ్వించే హాస్యం, ఒళ్ళు గగుర్పొడిచే సర్కస్ విన్యాసాలు చూచి ఆనందించండి. డిసెంబరు నుండి నెల్లూరు దర్గామిట ఎ. సి. స్టేడియంలో ప్రారంభం.

ఆటల వేళలు:– 2 తేది ప్రారంభదినం : రాత్రి 7-30 గం॥ మామూలు రోజులలో రోజు 3 ఆటలు మ॥ 3 సా॥ 6 రా॥ 9 గంటలకు ఆదివారం మధ్యాహ్నం 12 గం॥ ఆట కలదు.

శివారెడ్డి పద్యాలు

మారుటూరు

మారుటూరు నీకు మతిబోయినట్లుంది
పట్టెకెళ్ళ పోటు చిట్టచివర
మట్లాగలిసినావు యేట్లాపారేశావు
నమ్మినావు లోటనాయకులను!

హైకమాండు ఢిల్లిదొయ్య కాంగ్రెసేతర
రామరావు తెలుగురాజ్యమేతర
మారుటూరు! విమ్ము మరగేస్తుకున్నారు
మద్దులల్లి డిగిరి రొమ్ములోకి!

అడిగినోడికల్ల అదర్శమునచెప్పి
సైనసైన పోట్లు పంచిపెట్టి
మట్టిమోపుకొచ్చి లట్టాలు జరుగుండి
కాంగిరేసుపార్టి రాంగుసైప్పు!

ఈకపోతే ఏమియుస్తేము మా ఊరు!
మంచిపోటు నవ్వు మునిగిపొయ్యె
దేమిలేకు, నీవె అబ్బండి పదరావు
ముందు ముందు కొండరెండుకింక!

పెద్దపల్లి

పెద్దపల్లి ఎంతబుద్ధికాలివినీవు
మోసపోక దబ్బుకావపదక
కలిసినావు తొయ్యికాంగ్రేసుతో చేయి
ఇందిరమ్మ నీకు ఎంతొకాకి!

ఉంటాలో వూడరాదో
ఎంటీ రామన్న అయ్యకస్తే పోటు
తంటాలని మొనరెవరో
అంటుంటేవిన్న వి కు అంటరోకొకే!

సి. పి. దొయ్యి! నీవుచేసింది అంతింత
మేలగాదు, నవ్వేపాలగొనక
పోతె కాంగిరేసు పొయ్యేది పెదపల్లి
మాదిగాదు చెప్పమర్మమిచ్చె!

ఆచార్య రంగ

అరవరాని వ్యక్తి ఆచార్యరంగన్న
జన్మదినము తెలుగుజాతికెల్ల
యుతోక గొప్పపనము,
యూ రంగకొకథమ్ము
ఎగిరి కేంద్రమందు ఇంటిరమ్మ!

రేవతి డాక్టరు మోహన

పధువు శేంకంట, పది దేమో అంద్రంట
పెళ్ళికొండమీద, పెళ్లావంట
ఇందుకోటి పెళ్ళివిండు విన్నారంట
కవినిసేమవోం కదుపుమంట

పోలంరెడ్డి పద్మజ (బెంగుళూరు)

చిరుగులాబిపువ్వు చిట్టి పోలంరెడ్డి
పద్మజయ్య! చిన్నప్రాయమందె
మొగ్గలో నెలకొమూనె దాక్టరుకోర్సు
పూర్తిగా కముందె పొందెముక్తి!

హైదరాబాదు లేఖ (మొదటిపేజీకొరవ)

పార్లమెంటు ఎన్నికలువస్తే పురిజనత తో పొత్తుపెట్టుకుంటారా లేదా అన్న మీమాంస ఒకటుంది, కాంగ్రెసేతర ప్రతిపక్షంతో సఖ్యత అవసరాన్ని ఎన్. టి. ఆర్. గుర్తించినట్లుగానే కనబడుతున్నది.

కాని ఈవిషయంలో సైతం ఆయనకు ఏకాభిప్రాయం లేనట్లు తెలుస్తున్నది, తెలుగుదేశంపార్టీలోనే ఇందుకు సంబంధించి భిన్న వైఖరులున్నాయి.

ప్రజల్లో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినటంవల్లనేమి; ఉపఎన్నికల ఫలితాలవల్లనైతేనేమి పార్టీనిబలోపేతంగావుంచడానికి రెండు వర్గాలను ఏకం చేయాలని రామారావు ప్రస్తుతం ఆరాటపడుతున్నారు. అందువల్ల అధికారపార్టీలో ప్రస్తుతం ఉపేంద్ర జోరుతగ్గి నాదెండ్ల ప్రాబల్యం పెరుగుతున్నది. అయితే ప్రస్తుతం తనిపిస్తున్న ఐక్యత మంత్రివర్గవిస్తరణకు జరిగేంతవరకేనని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి జనవరిలో ముహూర్తం పెట్టినట్లు తెలిసింది. విస్తరణ జరిగిన తరువాత పార్టీ సమైక్యంగావుంటుందా? లేక ఇప్పుడు లోలోన రగులుతున్న అసంతృప్తి ఉధృతమవుతుందా అనేది తేలుతుంది.

జనే ఒక్కమాట- హైదరాబాదులమీద తెలుగులంతెలు అక్కరలేనట్లే, హింది లెక్కలు కూడా అవసరంలేదు, పల్లె ప్రాంతాలలో సైతం హైదరాబాదుమీద ఊర్ల పేర్లు హిందీలో రాస్తున్నారు. ఇది ఎవరి ఆదర్శం? హిందీని దక్షిణాది రాష్ట్రాలపై బలవంతంగా రుద్దేప్రయత్నంలో ఇది ఒకభాగంకాదా? హైదరాబాదులమీద ఊర్ల పేర్లు ఎవరి ఉపయోగార్థం రాస్తారు, అవి ఏప్రాంతానికిచెందినవి ఆప్రాంతీయభాషలో ఉండడమే సౌలభ్యం. అట్లాకాక ఎవరికీ తెలియని హిందీలో రాయడంవల్ల లాభమేమిటి? కాబట్టి రహదారి అయినంతమాత్రాన ఆయాభాషలో ఊర్ల పేర్లు రాయాలని ఎక్కడుందని కాపాడి మానాన్ని ప్రదర్శించుకునేవిధానంతిరస్కరించాలి.
నూజ్వీడుపేట — కె వి రంగారావు

సంచారం

గురుమౌఢ్యమి

29.11.1988 తేది కార్తిక బహుళ దశమి మంగళవారం నుండి 29.12.88 తేది మార్గశిర బహుళ దశమి గురువారం వరకు గురుమౌఢ్యమి.

నవంబరు తిధులు

26 శని షష్ఠి ప. 9.04 గం. వ.
27 ఆది సప్తమి ఉ. 6-37 గం. వ.
అష్టమి తె. 4-14 గం. వ.
28 సోమ నవమి రా. 1-54 గం. వ.
29 మంగళ దశమి రా. 11.36 గం. వ.
30 బుధ ఏకాదశి రా. 9-40 గం. వ.

డిశంబరు తిధులు

1 గురు ద్వాదశి రా. 7-57 గం. వ.
2 శుక్ర త్రయోదశి సా. 6.33 గం. వ.
—నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు.

జనహితం చందా
సంవత్సరం చందా 40-00
ఆరునెలలకు 20-00

వేరుశనగ విత్తనం

మా వద్ద శేలైన వేరుశనగ విత్తనం కాయలు (గుత్తి) సరసమైన ధరకు విక్రయించబడుచున్నవి. రైతుసోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

పాదర్తి ముత్యాలశెట్టి
శివశంకర ఆయిల్ మిల్లు
స్టోన్ హౌస్ పేట–నెల్లూరు
ఫోన్స్ : 5249, 4249, 4459

జనవాణి
(8 వ పేజీ కొరవ)

కాదు, ఇవి పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణసంకటం అన్నట్లు జరుగుతున్నాయి.

నెల్లూరు —చక్రపాణి

మేము - మీరు
(3 పేజీ కొరవ)


నాన్ని ప్రదర్శించటంలో తమిళనాడు లను మించిపోదలచినట్లే" వుంది.

భారతదేశ మంతటా
విరివిగా అమ్మబడుచున్నవి
ప్రతి ఇంటా వుండతగినవి

సుమ్మిత్ మిక్సర్లు
జీవితపర్యంతం ఉచితసర్వీసింగ్

సేల్సు మరియు సర్వీసింగ్

బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి – నెల్లూరు
ఫోన్ : 4212



అభిమానుల అవార్డులంటే ఎందుకింత చులకన ?

ఫిలింఫాన్స్ అసోసియేషన్ వారి 32వ అవార్డ్ ప్రదాన కార్యక్రమం మద్రాసు యూనివర్సిటీ సెంటినరీ ఆడిటోరియంలో నవంబరు 13 తేదీ జరిపారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షతవహిస్తారని ప్రకటించిన కేరళ గవర్నర్ రామచంద్రజా అనివార్య కారణాలవల్లరాలేదు. ముఖ్యఅతిధిగా రావలసిన మద్రాసు పోలీసు డైరెక్టర్ జనరల్ రాజశ్వేఖర్ కూడా ఏదో అత్యవసర సమావేశంలో పాల్గొనవలసి రావటంవల్ల చెప్పి పంపారు. "సిల్వర్ జూబిలీ" స్వీకరించ వలసిన ఎల్ వి. ప్రసాద్ కూడా రాలేదు.

కాలను
బ్రహ్మానందరావు

పోనీ - అవార్డులు అందుకోవలసి వారైనా వచ్చారాఅంటే ఉత్తమచిత్రంగా ఎన్నికైన "మేఘసందేశం" నిర్మాతగాని దర్శకుడుగాని మరెవరూరాలేదు. అక్కినేని నాగేశ్వరరావు మాత్రం వచ్చారు. "భక్త ధ్రువ మార్కండేయ"కు బహుమతిని అందుకునేందుకు గానుగాని, కీర్తి కాంత కనకం బహుమతిని అందుకునేందుకు విశ్వేశ్వరరావు, సంగీత దర్శకత్వ బహుమతిని అందుకున్న రమేష్‌నాయుడు, కెమెరామెన్ సెల్వరాజ్, 'శోభమ్మ'లో ఉత్తమనటనను ప్రదర్శించిన సరిత మాత్రం వచ్చారు. ఉత్తమ గాయనీ గాయకులు సుశీల, బాలు కూడా వచ్చారు. 'భక్త ధ్రువ' నుంచి బాలనటుడుగా ఎన్ని

—కొరవ 11వ పేజీలో

ప్రశ్నలు- జవాబులు

ఎం మృదులాదేవి-సింగరాయకొండ

ప్రముఖనటి బి. సరోజాదేవి ఇప్పుడు ఎక్కడ వుంది? ఆమె ఇప్పుడు ఏమి చేస్తున్నారు?

—ఆమె సినిమాల్లో నటించడం మానేసి పెళ్ళిచేసుకొని బెంగుళూరులో వుంటూంది.

సి ఎస్ మురళీకృష్ణ-నాయుడుపేట

స్వర్గీయ రాజబాబు సొంతంగా కొన్ని చిత్రాలు తీశాడుకదా! అవి ఏమిటి చెప్పగలరా?

—తీసింది ఒకేచిత్రం. "మనిషి రోడ్డున పడ్డాడు" అది విడుదలైంది. ఫ్లాప్ అయింది.

పి ఫిరోజ్‌ఖాన్ గూడూరు

డిస్కో-కింగ్ చిరంజీవిపై మీ అభిప్రాయం?

—చాలామంచివాడు, ఈ నాటి యువతరాన్ని ఉర్రూతలూగిస్తున్న నటుడు.

ఎస్‌డి హుస్సేని ఉదయగిరి

కృష్ణ, నరేష్ మధ్య రక్తసంబంధం వుందా?

—ఇది చాలా చిక్కు ప్రశ్న. విజయ చెప్పాలి.

కె. సుబ్బానాయుడు వంగం

ఎక్కువలాభాలు గడించేది ఉత్తమచిత్రమైతే, వసంతశృంగారచిత్రాలు కూడా ఉత్తమమైనవి కావాలి. మీ దృష్టిలో ఉత్తమచిత్రం ఏది?

—మానవజాతికి గిరాకీకావాలి. అంత మాత్రాన ఆరోగ్యకరమైన దనగలమా?

పి. వి. ఎస్. రెడ్డి మాపూడి

అమితాబ్ బచ్చన్ అడ్రస్ చెప్తారా?

—ప్రస్తుతం ఎక్కువగా మద్రాసులో వుంటున్నారు. కాపర్టీ లక్ష్మీప్రొడక్షన్స్, నార్త్ బోగరోడ్, మద్రాసు - 17 కు రాయండి.

టి వి నాయుడు వెలూరు

ఒకేచిత్రంలో అక్కినేని, శోభన్‌బాబు, కృష్ణ వరవన, జయసుధ, జయప్రద, శ్రీదేవి నటిస్తే ఎట్లావుంటుంది?

—అక్కినేని, శోభన్‌బాబు కలిసి నటించడం జరగదు.

కె రాజశేఖరరెడ్డి వాకాడు

నాగేశ్వరరావుగారికి యింకా డ్యూయెట్స్ పాడుతూ షైన్స్ చేయాలని వుందా?

—ఆయన షైన్స్ చేయాలని అభిమానులు కోరుతున్నారట.

మహమద్ హనీఫ్ ఉదయగిరి

అరుణ చిరునామా తెలుపుతారా?

—నెం. 1, శివప్రకాశ్ మొదలివీధి, మద్రాసు-17.

మహాద్భుతమైన చెత్త

త్రివేణీసంగమం

కె. రాఘవ పెట్టుబడిపెట్టగా, కొమ్మినేని కృష్ణమూర్తి దర్శకత్వం చేపట్టగా, కొంపెల్లి విశ్వం కలం కదను ప్రవేశించగా, అనేకులం వంటకాలను సమ్మతించగా, నారాయణరెడ్డి లేబిరిపాటలు ప్రవహింపజేయగా, జె.వి రాఘవులు సంగీతం సమకూర్చగా, వి. లక్ష్మణ్ కెమెరా నిర్వహించగా; సుమన్, పి యల్ నారాయణ, గొల్లపూడి మారుతీరావు కొత్తనటి పవిత్ర, వీరాస అదిగాగం నటీనటవర్గంతో ప్రతాప్‌ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారు ఎందులోనూ ఎలాంటి ప్రభావములేని "త్రివేణీ సంగమం" చిత్రం తయారు చేశారు.


కథచాలా తేలికైనది; కథను నడిపిన విధానమూ పరమచచ్చుగా వుంది.

అటల్లో, పాటల్లో చదువు సంధ్యల్లో కాలేజీ కంతా వన్నె అనిపించుకున్న త్రివేణి. ఆమె తెలివితేటలు, పిరికితనమూ ఏమయ్యాయో తెలియదుగాని అను కోకుండా అక్రమంగూడా తెలియని ఒక

గిద్దలూరు
గోపాలరావు

కల్లబొల్లి కబుర్ల చంద్రశేఖర్ అనే యువకునికి లొంగిపోయి కాబోయే వివాహం కాకుండానే కడుపు తెచ్చుకోవటం చాలా అసహజంగావుంది. ఒకసారి జీవితంలో దెబ్బతిని తనచుట్టూ పెరుగుతున్న విష

—కొరవ 11వ పేజీలో



చాగణంగనుల్లో యూరేనియం?

(4 వ పేజీ తరువాయి)

ఎనర్జీ కమీషనువారికితప్ప, మరొక్కరికి ఈ సమాచారం తెలియదానికి వీలులేదట. అందువల్లనేకాబోలు పార్లమెంటులోకూడా ప్రధాని ఇందిరాగాంధీ దీనికి సంబంధించి వివరాలేమీ యివ్వలేదు.

ఐతే అనధికారికంగా మేము సేకరించగలిగిన సమాచారం- ఈ యూరేనియం నిక్షేపాలు ఎక్కువగా రాపూరు రాయాకా చాగణం ప్రాంతంలోని మైకాగనుల్లో ఉన్నాయట. 1965-66 ప్రాంతాలలో కొంత మంది శాస్త్రజ్ఞానికిసంబంధించినవారువచ్చి సేకరించి పరిశోధనకు పంపినట్లున్నారు. రాయిల్ ఎంతకాలం యూరేనియం ఖనిజం వున్నదీ అటామిక్ ఎనర్జీ కమీషనువారే నిర్ణయించాలి. ఆ పాటికి అప్పట్నుంచి దీనిపై పరిశోధన జరుగుతూందో ఏమో. ఇప్పటికి మనజిల్లాలో దొరికే యూరేనియంమీద వారిదృష్టి లగ్నమైవుంటుంది.

మరి యూరేనియం వెలికితీసి తెలుసుకోడానికి ఇంతకాలం పట్టిందే దాన్ని వెలికితీసి వేరుచేసి ఉపయోగించుకోడానికి ఇంకెంతకాలం పడుతుంది. అంటే సమాధానం చెప్పలేము. ఐతే ఒకటిమాత్రం చెప్పవచ్చు. యూరేనియం సమృద్ధిగా దొరుకుతుందన్న నమ్మకమే అటామిక్ ఎనర్జీ కమీషనుకు కలిగితే ఇక వాళ్లు చాగణం ప్రాంతాన్ని వదిలిపెట్టరు. అంత విలువైన ఖనిజం అది. గనులు వచ్చియి పేలు యుఉమానులనే అయినా, వాటిని ప్రభుత్వం స్వాధీనంచేసుకొని. ప్రభుత్వ పరంగానే త్రవ్వకాలు జరిపిస్తుంది. ఐతే మనజిల్లాలో ఈ ఖనిజం ఏమంత ఎక్కువగా లభ్యంకాకపోవచ్చు ననికూడా తెలుస్తూంది. కొద్దిగా దొరికినా అది చాలా విలువైనది, అణుశక్తి పరిశోధనారంగంలో అత్యంత కీలకమైనదికూడా.

మరి ఈ ఖనిజ సంపదను మన ప్రభుత్వం ఏమేరకు వెలికితీసి, మన వైజ్ఞానికావసరాలకు ఎంతవరకు వినియోగించుకోగలదన్నది వేచిచూడాలి. ఏమైనప్పటికీ. ఈ యూరేనియం ఖనిజంతో మన జిల్లా సంపన్నమై వుంది. దీనివల్ల మనజిల్లాకు అణుశక్తి పరిశోధనా రంగంలో మరొకసారి ప్రాముఖ్యం లభించే అవకాశాలున్నాయి. త్రవ్వకాలు పెద్దఎత్తున జరిగితే, వాటి ప్రభావం మన జిల్లామీద చాలావరకు ఉండగలదని ఆశిస్తున్నారు.

మాటకచేరి

(2 వ పేజీ తరువాయి)

నాటకాం శైలిలోనే త్యాగరాజు ప్రహ్లాద భక్తవిజయం, నౌకా చరిత్రం రాశాడట.

కాహళీ మన తెలుగు నీవపద్యంచూచి ముచ్చటపడి, దానికి కనకపద్యం అని పేరు పెట్టి మహారాష్ట్ర సాహిత్యానికి అందచేశాడు. కాహళీ మహారాష్ట్రి. తెలుగు బాషల్లోపేరాడు. తమిళం, కన్నడంలోకూడా పరిచయం వున్నవాడు.

కాహళీ గొప్ప శివభక్తుడట. త్యాగరాజ జన్మస్థలమైన తిరువారూరులో త్యాగేశరూపంలో శివాలయం వుంటట. ప్రతిరోజూ ఆ ఆలయంలో అర్చనపూర్తి కానిదే, కాహళీ భోజనంచేసేవాడుకాదట తంజావూరుకు, తిరువారూరుకు దూరం 40 మైళ్లు; ఆ నలభైమైళ్లు. మైలుకొక గంట కట్టించి, తిరువారూరులో అర్చన పూర్తికాగానే అంచెలంచెలుగా గంటలు కొట్టే ఏర్పాటు చేయించి, కడపట తన దివాణంలో గంటమ్రోగిన తర్వాత అన్నానికి లేచేవాడట ఆ రాజు.

కాహళీని త్యాగయ్య గుడ్డిగా అనుకరించాడని అనడం ఎందుకుగాని, ఇద్దరూ దాదాపు సమకాలికులు కావడంవల్లనైతే నేమి, ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంచేతనైతేనేమి. కాహళీ కీర్తనం ప్రభావం త్యాగరాజుమీద గాఢంగా వుందని అనుకోవచ్చు. ఒక్కొక చోట అయితే, కాహళీ ఉపయోగించిన సమాసాలు పదబంధాలు యధాతథంగా త్యాగరాజకీర్తనల్లో కనబడ్తాయట. దీన్ని బట్టి త్యాగయ్యమీద కాహళీ ప్రభావం ఎంతగా వుందో ఊహించుకోవచ్చు. ఐతే త్యాగయ్య ఒక సంగీత సంప్రదాయంగా తరతరాల తరాలకు అందాడు; కాహళీ ఎందువల్లనో మరుగున పడిపోయాడు.

ఇన్నాళ్లకు యు జి సి వారి పుణ్యమా అని, సుబ్బరాయుడుగారి కృషి వల్ల, కాహళీ కీర్తనలు వెలుగులోకివస్తే మన శాస్త్రీయ సంగీతం మరింత సంపన్నమవుతుంది.

ం ం ం

తంజావూరు సరస్వతీమహల్ ప్రస్తావనరానే వచ్చింది గనుక, ఇప్పుడే మరోమాట.

తమిళనాడు ఆర్కైవ్స్, తంజావూరు సరస్వతీమహల్ వగైరా పురాతనగ్రంథాలయాల్లో మూల్గుతున్న తెలుగు అక్షర సంపదను తెలుగునాటికొక పెంటేసి కానుకగా ఇవ్వమని మన ముఖ్యమంత్రి గారు తమిళనాడు ముఖ్యమంత్రిగార్ని తె. గుగంగ శంకుస్థాపన సభలో కోరి వట్టు; అందుకు ఎంజీఆర్ 'సార్కులాం' అనిగాబోలు సమాధానమిచ్చినట్లు పత్రికలలోవచ్చి అప్పట్లో చాలా సంతోషించాము. 'తెలుగుగంగ'కు శంకుస్థాపన చేసి జరిగి ఇప్పటికి ఏ ఐదారునెలలైనా అయివుంటుంది. ఐనా ఈ నాటికి మద్రాసునుంచి ఆ పుస్తక సంపదను తరలించుకొచ్చే ప్రయత్నంకాదు సరికదా, ఆలోచనకూడా వున్నట్టులేదు మన వారిలో! అన్నగారుఅడగడం, అన్నన్నగారు అననడం తప్ప, మళ్ళీ ఆమాట ఎవరైనా అనుకున్న పాపానపోయారా న్నది అనుమానమే! దీన్నిబట్టి చూస్తే, తెలుగుగంగ శంకుస్థాపనవాడు కోరిన కోరిక, ప్రారంభోత్సవంనాటికి కూడా తీరకపోయినా ఆశ్చర్యపడాల్సిందేమీ ఉండదు.

నిజానికి తంజావూరు సరస్వతీమహల్ వంటి సంస్థలనుంచి తెలుగు గ్రంథాలను తరలించడం కష్టమైతేకావచ్చుకానీ, ప్రభుత్వ యాజమాన్యంలో వున్న ఆర్కైవ్స్ వగైరాలనుంచి తెలుగు విభాగాలను మనకు అప్పగించడం అసాధ్యమేమీకాదు; ఇవ్వాలనే ఉద్దేశమేవుంటే, అంతకంత ఆలస్యమూ చేయనక్కర్లేదు. ఐతే మనలో ఆరంభశూరత్వమేకానీ ఆచరణ శూన్యంకావడంచేత. తమిళసోదరులు మనవల్ల లాభపడ్తున్నా మనకు మొండిచేయి చూపుతున్నారు.

తమిళనాడులోనేకాదు: ఇతరరాష్ట్రాల్లో కూడా మన గ్రంథసంపద బోలెడుంది. వాటన్నిటిమించి, లండన్‌లోని ఇండియా ఆఫీసు లైబ్రరీలో మన అమూల్యగ్రంథాలు, వ్రాతప్రతులు కోకొల్లలుగా వున్నాయి. అవన్నీ తెప్పించి భద్రపరచుకొనడం అవసరమే అయినా, కనీసం వాటి జెరాక్స్‌కాపీలనైనా మన ఆర్కైవ్స్‌కు సేకరించగల్గితే బాగుంటుంది. తమిళసోదరులు ఇచ్చినా ఇవ్వకపోయినా, మన పుస్తకాలకు నకళ్ళు తీసుకోడానికి వారికేమీ అభ్యంతరం ఉండకపోవచ్చు. కాబట్టి ఎన్ టి ఆర్‌గారి ప్రభుత్వం కనీసం ఆ నకళ్ళనైనా సేకరించి భద్రపరచగల్గితే అక్షరలోకానికి గొప్ప మేలు చేసినట్లవుతుందని మనవి.

— గోపి

గ్రంథాలయోత్సవాలు

(2 వ పేజీ తరువాయి)

రామలింగారెడ్డి, దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగార్ల అరుదైన గ్రంథాలనుకూడా ప్రదర్శించారు

ఇకపోతే మిగతా సభలను గూర్చి చెప్పదగింది ఏమంతలేదు. రెండోరోజు కార్యప్రవూర్త డాక్టరు మదుపూరు కోదండరామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన ముక్తసరి సభలో తెలుగుగంగ కలెక్టరు శ్రీ కె. వెంకటశివయ్య ఈ నాటి విద్యార్థులలో సాహిత్యస్పృహ కొరవడడంగూర్చి చెప్తూ ప్రతితెలుగువాడూ తెలుగుకవుల సాహితీసేవలనగూర్చి కొంతెమో వంతెమో తెలుసుకొనేందుకు సరస్వతీ సంస్థలు కృషిచేయాలన్నారు.

17తేదిసభకు ఇందులు 'ఇంద్రధమస్సు' అనే చక్కని సాహిత్యరూపకం ప్రదర్శించారు. యువకవి శ్రీ పెన్నెపల్లి రాజేశ్వరప్రసాద్ తెలుగుసాహిత్యంలోని వివిధప్రక్రియలను, వాటి విశిష్టతలను ప్రతిబింబిస్తూ ఈ రూపకంరాసి, జన రంజకంగా ప్రదర్శించారు

18 తేది గ్రంథాలయసంస్థ మాజీ చేర్మన్ శ్రీ నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి చిత్రపటాన్ని న్యాయవాది శ్రీ ఎల్. ఎస్. కృష్ణమూర్తి ఆవిష్కరించారు; సభను వర్ధమానసమాజ కార్యదర్శి శ్రీ అగస్త్య రెడ్డి వెంకురెడ్డి అధ్యక్షించారు.

19 తేది మహిళా దినోత్సవం. స్వతంత్ర పార్కులోని రొద్దం పద్మావతమ్మ మహిళా గ్రంథాలయంలో. ఆ గ్రంథాలయ భవనాన్ని మహిళలు సభలు సమావేశాలకు కూడా వినియోగించుకోవచ్చునని లోకేంద్రప్రసాద్ తెలియజేశారు. జిల్లా మహిళా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి నిర్మల. సర్వీస్‌హోమ్ సూపరింటెండెంట్ శ్రీమతి అన్నపూర్ణమ్మ ప్రసంగించారు.

చివరిరోజు సభను పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ ఎం. చంద్రశేఖరయ్య అధ్యక్షించగా, పోలీస్‌సూపరింటెండెంట్ శ్రీ కె. కృష్ణమూర్తి పాల్గొని, టౌనులో గ్రంథాలయ ప్రాంతాలలో ట్రాఫిక్ ను క్రమబద్ధం చేస్తామని హామీఇచ్చారు; ఈ ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు జరిపిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులిచ్చారు. కార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి వందనాలతో సభ ముగిసింది.

అంతా బాగానే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలంటూ ఘనంగా పేరుపెట్టిన తర్వాత, వాటిని మొక్కుతీర్చుకొన్నట్లు కాకుండా ఘనంగానే జరపాలంటే దబ్బు ఉండాలిగదా? మునిసిపాలిటీలు, పంచాయితీలనుంచి గ్రంథాలయసంస్థకు రావల్సిన సెస్సుమొత్తాలే రాకపోతే ఇక వారోత్సవాలు జరిపేదేలా? పైగా ప్రభుత్వం నుంచి సహాయంకూడా అంతంతమాత్రంగానే వుందాయె! ఇక ఈ గ్రంథాలయాలు బాగుపడేదెప్పటికి?



తెనాలి ప్రిన్సిపల్ మున్సబు మేజస్ట్రేట్ కోర్టులో

O. S. 205 of 78

E. P. No. 101 of 81

రావులూరి శివరామప్రసాద్

—డిక్రీహోల్డరు

సూర్యదేవర లక్ష్మిసాంబ్రాజ్యం వగైరా

—జడ్జిమెంట్ డెటర్సు

Notice to: 1. సూర్యదేవర లక్ష్మిసాంబ్రాజ్యం D/o. నాగేశ్వరరావు. 2. సూర్యదేవర వెంకటసుబ్బారావు S/o. నాగేశ్వరరావు. 3. సూర్యదేవర గోపీకృష్ణ S/o. నాగేశ్వరరావు పై గా. అన్నవెంకటసుబ్బారావు పా. ఏరుకపాడు

పై నెంబరు అమలులో జప్తు చేయబడిన స్థిరాస్తిని వేలం వేయవలసిందిగా D. H. R. కోరినందున మీకు వేలం నోటీసు నిమిత్తం 27-12-83 తేదీకి వాయిదా వేసినారు సదరు విషయమై మీకు ఆక్షేపణలు వున్నయెడల వాయిదా తేది ఉదయం 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును

—దావులూరి హరిహరప్రసాద్

DHR తరపు అడ్వకేటు

పడుగుపాడు గ్రామపంచాయితి

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం 84, 83 ఎ 22-11-1983

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా. పడుగుపాడుగ్రామ పంచాయతీలో ఈ క్రింది పనులు చేయుటకు మరియు వస్తువులు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు 7-12-83 తేది బుధవారము మధ్యాహ్నం 2 గంటల వరకు తీసుకొనబడి అదేరోజున మధ్యాహ్నం 2-30 గం.కు హాజరుకాబడిన టెండరుదారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలు చేయకోరువారు ఆయా ఐటములకెదురుగా నిర్ణయించిన ధరావత్తు చెల్లించి రశీదు టెండరుకు జత పరచవలయును ధరావత్తుచెల్లించని టెండర్లు పరిగణనకు తీసుకొనబడవు మిగిలిన విషయములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరములు	ఎస్టిమేటు విలువ	చెల్లించవలసిన ధరావత్తు
1.	పాతహరిజనవాడలో శ్రీ శీరం రాగయ్య ఇంటి సమీపమున పబ్లిక్ కొళాయి ఏర్పరచుట	రు. 850/-	రు. 25/-
2	పాతహరిజనవాడలో శ్రీ గోడ మస్తానయ్య ఇంటిసమీపమున పబ్లిక్ కొళాయి ఏర్పరచుట	రు. 2000/-	రు. 50/-
3.	పాతహరిజనవాడలో శ్రీదంతోలు పెంచలయ్య ఇంటిసమీపమున పబ్లిక్ కొళాయి ఏర్పరచుట	రు. 2000/-	రు 50/-
4.	ఇనమడుగు జంక్షనులో బైపాసు రోడ్డు వద్ద బోరువెల్ తీసి రిపేరుచేసి మరలా వేయుట	రు. 1200/-	రు. 30/-
5.	పాతహరిజనవాడలో దేవాలయం సమీపమున బోర్ వెల్‌తీసిరిపేరుచేసి మరలా వేయుట	రు. 1200/-	రు. 30/-
6.	పాతహరిజనవాడలో శ్రీ శీరం రాగయ్య ఇంటి సమీపమున బోర్‌వెల్ తీసి రిపేర్ చేసి మరలావేయుట	రు. 1200/-	రు. 30/-
7.	లక్ష్మీనారాయణపురంలో బోర్ వెల్‌కు ప్లాటుఫారం నిర్మించుట	రు. 1200/-	రు. 30/-
8.	చిన్న పడుగుపాడులోని కాటంరెడ్డి వారి వీధిలో శ్రీ పి. రామయ్య ఇంటినుండి శ్రీ బెల్లంకొండ రమణయ్య ఇంటి వరకు సైడుకాలువ రిపేరుచేయుట	రు. 3200/-	రు. 80/-
9.	టెక్స్ ఏరియాలో మందమహల్‌దగ్గర వేయుచున్న P. W. S. స్కీముకు సంబంధించిన మోటారునకు షెడ్డు నిర్మించుట	రు. 10000/-	రు. 250/-
10.	పంచాయతికి స్టీలు ఫోల్డింగు కుర్చీలు (చేతులులేనివి) 14; ఒక "6" సైజు చేతులులేని కుర్చీ; ఒక ఆరు అడుగుల ఎత్తుగల స్టీలు బీరువా మరియు ఆరు అడుగుల ఎత్తుగల రికార్డులుపెట్టుకొను కొయ్యర్యాకు సప్లయిచేయుట	—	రు 100/-

—పవని నరసింహారావు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

* పెండ్లిండ్లు *

దొడ్లవారి కల్యాణం

బుచ్చిరెడ్డిపాలెం దొడ్ల కుటుంబీకుడు, స్వర్గీయ బెజవాడ రామచంద్రారెడ్డి కుమారుడు కొండ్లపూడివాసి శ్రీ బెజవాడ సుబ్బారెడ్డి తన కుమారుడు, కోవూరు షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టరు భరణిరెడ్డి; హైదరాబాదు ప్రముఖులు శ్రీ సి సూర్య నారాయణరెడ్డి కుమార్తె మాలతి కల్యాణం 18 తేదీ హైదరాబాద్‌లో ఘనంగా జరిపించారు.

సి.పి.ఐ. వివాహం

నెల్లూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అధ్యక్షులు, సి.పి.ఐ. ముఖ్యుడు శ్రీ అరిగెల సుబ్బరామయ్య కుమారుడు నాగేంద్రసాయి, పద్మిని కల్యాణం 11 తేదీ టౌన్‌హాల్లో జరిగింది. సుబ్బరామయ్య పెండ్లిపత్రికకూడా పార్టీకరపత్రం మాదిరి అరుణవర్ణంలో ఉండడం విశేషం. "వివాహం పెద్దల ప్రోద్బలంతో కాదు; సమాజంచేసే వంతెనలు కావాలి." అంటూ పెళ్ళికి పిల్చారు కాబట్టి ఇది ప్రేమ వివాహమై ఉంటుందేమోనని పిస్తుంది.

విజయ – పెంచలయ్య

'జమీన్‌రైతు' మేనేజరు శ్రీ చూపిరి వనమాలి సీతమ్మ కుమార్తె విజయ; దేగపూడి ముక్కున కామాక్షయ్య కుమారుడు పెంచలయ్య; వివాహం 6 తేదీ మూలస్థాన వేణుగోపాలుని సన్నిధిలో జరిగింది.

గణేశ్ ప్రెస్సు పెళ్ళి

గణేశ్ ప్రెస్ యజమాని, కాంగ్రెసు అభిమాని శ్రీ కె. మారుతీప్రసాద్ కుమార్తె జ్యోతిర్మయి; హైదరాబాద్ మాజీ జిల్లాజడ్జి శ్రీ పి. రంగనాయకులు రెండవ కుమారుడు, ఎం.కామ్ పట్టభద్రుడు ఎన్. వి. శ్రీనివాసులు కల్యాణం 11 తేదీ రంగనాయకులుపేట మద్దాల కాంతిమ్మయ్య కల్యాణ మంటపంలో జరిగింది. మాజీమంత్రి శ్రీ జనార్దనరెడ్డి ప్రభృత పెద్దలు పెళ్ళికి హాజరై ఆశీర్వదించారు.

వరలక్ష్మి – వెంకట్

నెల్లూరు అనురాగ్ హోటల్ యజమాని శ్రీ కొణిదల హనుమారెడ్డి అంటిరెడ్డి మనుమరాలు, స్వర్గీయ కె. భాస్కరరెడ్డి కుమార్తె వరలక్ష్మి, గూడూరు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి కుమారుడు వెంకట్ వివాహం 11 తేదీ దర్గామిట్ట శ్రీ వెంకటేశ్వర కళ్యాణమంటపంలో జరిగింది.

హరిప్రసాద్– ఉమామహేశ్వరి

ఇందుకూరుపేట కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ బొమ్మలగడ్డ మురహరిరావు కుమారుడు, బి. ఎస్‌సి పట్టభద్రుడు వెంకట హరిప్రసాద్; ఇందుకూరుపేట సర్పంచ్ శ్రీ హరరంగంల వెంకటరమణయ్యనాయుని కుమార్తె ఉమామహేశ్వరి వివాహం 16 తేదీ ఇందుకూరుపేటలో జరిగింది.

ఇది నాటకీయ విశేషంగల్గిన వివాహం. మురహరిరావు - వెంకటరమణయ్య మొన్నమొన్నటి వరకు భిన్నవర్గీయులు, అటువంటివారు వియ్యమందుకోవడం మంచిదిగదా!

ఉషారాణి: సనత్‌కుమార్

ముత్తుకూరు సముద్రం శ్రీ వాకాటి వేణుగోపాలరెడ్డి కుమార్తె ఉషారాణి; గూడూరు శ్రీ గంగపట్నం దశరథరామరెడ్డి కుమారుడు సనత్‌కుమారరెడ్డి వివాహం 16 తేదీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

బర్మాషెల్ కళ్యాణం

శివయ్యగా, యుద్ధకాలంలో శివనాయిల్‌శివయ్యగా పాప్యులర్ అయిన పాత బర్మాషెల్- ఇప్పటి భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఏజెంటు శ్రీ చెముకు మూర్తి నాగేశ్వరరావు సోదరుడు స్వర్గీయ డాక్టర్ సి.వి. భవతిరావు కుమార్తె, బిఎస్‌సి పట్టభద్రురాలు శేషపద్మజ; నెల్లూరు టి.వి. మాజీ హెడ్మాస్టరు శ్రీ దామోదర సీతారామదాసు కుమారుడు, భువనేశ్వర్ ప్రావెడుడ్ ఆర్ కార్పొరేషన్ కన్సల్టెంట్స్ కంపెనీ ఉన్నతోద్యోగి, విజయ్ కుమార్ పెళ్లి 17 తేదీ పాండురంగ అన్నదాన సమాజంలో జరిగింది.

శ్రీనివాసరావు: లీలావతి

రాపూరు రిటైర్డ్ హిందీ పండితుడు దోర్నాదుల లక్ష్మీనరసింహం కుమారుడు, బి ఎస్ సి: బి ఇడి పట్టభద్రుడు శ్రీనివాసరావు: మనుబోలు శ్రీ దాట్ల వెంకటసుబ్బయ్య కుమార్తె లీలావతి కల్యాణం 17 తేది గూడూరు టి. ఎస్ రాయలు కల్యాణమంటపంలో జరిగింది

అంతర్రాష్ట్ర వివాహం

ఎల్లాయపాలెం ఉపాధ్యాయుడు శ్రీ చింతా నారాయణ కుమారుడు, డాక్టర్ మోహన్; కేరళ యువతి రేవతి కల్యాణం 19 తేది కేరళలో జరిగింది

రాజా శ్రీనివాసరావు: సుచిత్ర

ఇరిగేషన్ శాఖలో సూపరింటెండింగ్ ఇంజనీరుగా రిటైరై హైదరాబాద్‌లో స్థిరపడిన వెంకటగిరీయుడు శ్రీ రాజా రామచంద్రరావు కుమారుడు బి.ఇ.:ఎం.టెక్, పట్టభద్రుడు రాజా శ్రీనివాసరావు; హైదరాబాద్ చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ కామిసెట్టి సుబ్బారావు కుమార్తె, బి. కాం పట్టభద్రురాలు సుచిత్ర పరిణయం అక్టోబరు 20 తేది హైదరాబాద్‌లో జరిగింది

రామకృష్ణ–లక్ష్మి

నెల్లూరు టాటా ఎలక్ట్రానిక్స్ ఉద్యోగి రామకృష్ణ, బి.కాం. లక్ష్మి వివాహం అక్టోబరు 22 తేది ఆర్యవైశ్య కల్యాణనిలయంలో జరిగింది.

రేవతి–రామచంద్రయ్య

ముత్తుకూరు గోపాలపురం వాసి, సీనియర్ ఎ. డి. ఓ. శ్రీ కొట్టం వెంకట కృష్ణయ్య కుమార్తె రేవతి; కోట శ్రీ నతివ ఆదినారాయణ కుమారుడు, బి.ఇడి పట్టభద్రుడు రామచంద్రయ్య వివాహం అక్టోబరు 16 తేదీ ఆంధ్రసభలో జరిగింది.

జ్యోతి - సత్యనారాయణ

అనంతపురం పి. జి. సెంటర్ రిటైర్డ్ డైరెక్టరు శ్రీ వై. విశ్వనాథం కుమారుడు బి. టెక్. పట్టభద్రుడు వై. వి. ఎస్. సత్యనారాయణ; కోవూరు శ్రీ బి వీరయ్య, బి.కామ్. పట్టభద్రురాలు జ్యోతి వివాహం 21 తేదీ పాండురంగ అన్నదాన సమాజంలో జరిగింది.

వెంకటేశ్వరప్రసాద్–రాజేశ్వరి

కందుకూరు తాలూకా పలుకూరువాసి, కొంతకాలం ఆనాటి కోటపల్లి గూడూరు సమితి పరిశ్రమల విస్తరణాధికారిగా పనిచేసిన ఉత్తమ అధికారి; ప్రస్తుతం ఒంగోలు పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టరుగా వున్న శ్రీ నార్నె సత్యనారాయణ కుమారుడు వెంకటేశ్వర ప్రసాద్; జగదేవిపేట శ్రీ గోనుగుంట రామానాయుడు కుమార్తె రాజేశ్వరి వివాహం అక్టోబరు 22 తేది పాండురంగ అన్నదాన సమాజంలో జరిగింది.

రాజకీయంలో సినిమా వియ్యం

రాజకీయరంగం సినిమారంగం వియ్యమందుకోవడం కొత్తకాదు. కేంద్రరవాణాశాఖమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ ఎం. ఎస్. రెడ్డి వియ్యంకులయ్యారు. ఎం ఎస్ రెడ్డి గారి కుమారుడు, ఎం బి ఎ పట్టభద్రుడు శ్యామ్‌ప్రసాద్; విజయభాస్కరరెడ్డిగారి కుమార్తె వరలక్ష్మి వివాహం 17 తేదీ హైదరాబాద్‌లో వైభవంగా జరిగింది. మంత్రి గారింటపెళ్ళి అంటే ఆడంబరాలకు, ఆర్భాటాలకు, దర్జాలకు దర్పాలకు కొరవేముంటుంది; అందులో విజయభాస్కరరెడ్డి గారికి స్నేహ అనుబంధాలుకూడా ఎక్కువే. అట్లాగే సినీ నిర్మాతతో వియ్యమంటే కళలకు అలంకరణలకు కరువేముంటుంది? ఎం.ఎస్. రెడ్డిగారిమాటలో చెప్పాలంటే అది 'అనురాగసంగమం' గానే జరిగింది.

సినిమా

(8 వ పేజీ తరువాయి)

...లైన పలువురు బహుమతిని అందుకున్నారు. గొల్లపూడి మారుతీరావు, సత్యనారాయణ తదితరులు చాలామంది రాలేదు. రెండవ ఆదివారం సినిమావారికి సెలవుదినమైనా ఎందుకు రాలేదోమరి!

నాటిసభకు అధ్యక్షత వహించిన జస్టిస్ మోహన్ నటీనటులెవరూ రాకపోవటాన్ని ప్రస్తావిస్తూ "పిలింఫాన్స్ అసోసియేషన్ కేవలం స్వశక్తితోనే 32 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. సినిమా పరిశ్రమపై మేము ఆధారపడిలేము ఇది అభిమానులసంఘం. అభిమానులిచ్చే బహుమతులను స్వీకరించేందుకు నటీనటులు రాకపోతే వారిని కించపరచినట్లే అవుతుంది. ఈసభలో నాగేశ్వరరావు, భానుమతిగార్లను చూసినప్పుడు నాకు చాలా ఆనందం కల్గింది. ఆయన కరెక్టుగా వచ్చారు; ఈ విషయాన్నే నేను ఆయనతో అన్నప్పుడు. 'ఎంభై సంవత్సరాలుగా ఈపరిశ్రమలో వుంటూ నేను నేర్చుకున్నదిది; ఈనాడు ఎట్లా తప్పించుకోగలను'- అన్నారు. అది అక్కినేనిలోని సిన్సియారిటీ -అన్నారు.

బహుమతుల ప్రదానోత్సవానికి ముందు డాక్టర్ దయా వంగీత విభావరి, డైరెక్టర్ విపులహాస్య ప్రహసనం దీప భరతనాట్య ప్రదర్శన జరిగాయి. కార్యక్రమమంతా తమిళంలోనే జరిగింది.

బహుమతులు పంచిపెట్టినతర్వాత ఉపన్యాస కార్యక్రమం మాత్రంలేదు.

బావ మరదళ్ళు

రాశీ మూవీస్‌వారు శోభన్ బాబు, రాధిక, సుహాసిని ముఖ్యలైనవారితో 'బావమరదళ్ళు' అనేచిత్రాన్ని నిర్మించారు. ఈసందర్భంగా నవంబరు 14 తేదిరాత్రి వారి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటుచేసి వివరాలను అందించారు నిర్మాత నరసింహారావు.

ఇదొక కుటుంబ కథాచిత్రం. రాధిక, సుహాసిని అక్కచెల్లెళ్ళు. రాధిక పల్లెటూరిపిల్ల ఈ యిద్దరికో శోభన్‌బాబును ముందు రాధికను చేసుకోవటం తర్వాత పరిస్థితుల ప్రభావంవల్ల సుహాసినికూడా అతన్ని పెళ్ళాడటం జరుగుతుంది. కథలో కన్నా దర్శకుడు కోదండరామరెడ్డి కథనంలో వైవిధ్యంవుంది. ఈ చిత్రాన్ని డిసెంబరులో విడుదల చేయాలనుకుంటున్నాం. ఆ తర్వాత యిదే యూనిట్‌తో వచ్చేసంవత్సరం పెద్దం జరుమంచి శోభన్‌బాబుతోనే మరొక చిత్రాన్ని ప్రారంభిస్తాం. అన్నారు నరసింహారావు.

"బావామరదళ్ళు" చిత్రాన్ని సమర్పిస్తున సంతెన దేవేంద్రరాజు తొలుత పాత్రికేయులకు స్వాగతంచెప్పి యీ చిత్రంలో రావు గోపాలరావు, అల్లురామలింగయ్య, నూతనప్రసాద్ తదితరులు నటించారని అన్నారు.

అనంతరం విందుభోజనంతో కార్యక్రమం ముగిసింది.

"అబ్బి" మరణం

పి. పుల్లయ్యగారి బావమరిది, శాంతకుమారి తమ్ముడు అయిన వి.సుబ్బారావు- అందరూ 'అబ్బి' అంటారు - నవంబరు 13 తేది హఠాత్తుగా హృద్రోగంతో మరణించారు.

సుబ్బారావు పద్మశ్రీవారు నిర్మించిన ఒకటికచిత్రానికి దర్శకత్వంవహించారు. అదే "అల్లడే మేనల్లుడు" పుల్లయ్యగారికి చేదోడు వాదోడుగావుండేవారు. మంచివారు. ఆయన కుటుంబానికి మా సానుభూతి

చిత్రసమీక్ష

(8 వ పేజీ తరువాయి)

పలకున్నిగూర్చి కొంచెంగూడా ఆలోచించక చిత్రం చివరవరకూ చంద్రశేఖరం మోసపుమాటలను నమ్మేంకటి మట్టిబుర్రగా త్రివేణిని చూపడం ఎబ్బెట్టుగావుంది.

చంద్రశేఖరాన్ని ఆడపిల్లల్ని వంచించి అనుభవించే విలాసవంతుడుగా చూపటం బాగానేవుంది. కాని అతను పెళ్ళికుదురుతోన్న ఒక టీచరు. ఈ టీచరు గిరికి తాను సాగిస్తున్న విలాస జీవితానికి సరితూగని విషయం. పాత్రచిత్రణాన్ని సక్రమంగా అవగాహన చేసుకోలేని కథకుడు, దర్శకుడు చేసే అవకతవకపనులు యివి. త్రివేణిపాత్రలోను యిలాంటి అనంబద్ధమే జరిగింది.

ఏవగింపుగా తయారైన మరో రెండు పాత్రలున్నాయి. ఒకటి చీటీల చిట్టెయ్య మరొకటిరెండోపెళ్ళి, మూడోపెళ్ళిఅంటూ తిరిగే కోనేటిరావుపాత్రలు. ఈ రెండు పాత్రలద్వారా పెద్దగా హాస్యం సృష్టించాలనుకున్న దర్శకుడు పూర్తిగా విఫలమయ్యాడు.

ఇక సన్నివేశాల విషయానికొస్తే ప్రతి సన్నివేశం చాలాపేలవంగావుంది. అటు పాత్రలను బలంగా పోషించడంలో గాని యిటు సన్నివేశాలను రక్తికట్టించడంలో గాని దర్శకుడు ఎలాంటి శ్రద్ధ శ్రమ తీసుకోలేదు.

అసలు యీ చిత్రాన్ని ఎందుకు తీశారా అనిపిస్తుంది. కొత్తగా పరిచయం చేసిన వనితశ్రీ వెండితెర జీవితానికి బలి అవుతున్నాయేందుకు తీశారా. వర్ధమాన నటుడు సుమన్ భవిష్యత్తుకు దెబ్బకొట్టేందుకు తీశారా. అదృష్టం, ముంచుకొచ్చి హఠాత్తుగా రచననుంచి నటనకు మారిన గొల్లపూడి మారుతీరావుకు గొడ్డలిపెట్టుగా తీశారా. మంచినటుడుగా, పైకొస్తున్న పి. యల్‌నారాయణను కూర్చున్నవాణ్ణి కూర్చున్నట్టే యీ చిత్రంలో చూపినట్టు నటజీవితంలో గూడా యితన్ని చంపేందుకు తీశారా. నారాయణరెడ్డి అప్పుడప్పుడూ చొప్పదంటు పాటలుగూడా రాయగలరనేందుకు రుజువుగా తీశారా. రామసుబ్బరాయుని సంగీతం అంచించే స్థాయినుంచి యింకా పెరగలేదని చెప్పేందుకు తీశారా. దర్శకుడు కొమ్మినేని 'కృష్ణమూర్తికి దర్శకత్వంలో యింకా కొమ్ములు మొలవలేదని చూపేందుకు తీశారా. లేక నిర్మాత కె. రామనమ తిరుపతి వరం చేసేందుకు తీశారా?

దర్శకుడికి తెలుగులో పదం దిక్కలేదేమో చిత్రంముగింపులో The End అని యింగ్లీషులో వేశాడు, ఇలాంటి తప్పు కారంలేని తిక్తమ చెత్త చిత్రాలకు యిదే ఎండ్ అయితే ఎంతో బాగుంటుంది.

వేలం ప్రకటన

నందలూరు డి॥ ము॥ కోర్టులో

E P 11 of 83 In

O S 86 of 82

రావల సుబ్బారెడ్డి —D.Hr.

నేరిగాని నరసింహులు —J Dr.

పై నంబరులో డిక్రీ బాకీనిమిత్తం J.Dr. తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారి ఎదుట 8-12-83వ తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగంగా వేలం వేయబడును. సవాల్ దార్లు పాల్గొనవచ్చును

షెడ్యూలు :- కడప డి॥ రాజంపేట సబ్ డి॥ లో చేరిన యిండ్లూరు గ్రామ పొలంలోని J.Dr. తాలూకు భూముల నెంబరువారి వివరం.

(1) సర్వే నెం. 38/2 0.38 సెంట్లు కరం 3.42 యిందుకు చెక్కుబంది తూర్పు : కూరకోట పాంరత్నం భూమి ద॥ బద్దల పిల్లి వెంకటయ్య ప॥ గొపారి అచ్చమ్మ భూమి ఉ॥ కొల్లి సుబ్బారెడ్డి భూమి అమీనా విలువ రూ. 1000/-లు

(2) రాజంపేట తాలూకా యిండ్లూరు గ్రామం యిండ్లూరు పంచాయితీలో చేరిన సాతపల్లె హరిజనవాడలో రెప్పెండెంటు యొక్క మూడు అంకణముల పూరి కొట్టంనకు చెక్కుబంది తూ॥ నేరిగాని చిన్నప్ప ప॥ ద॥ రాజనాల ఉ॥ యనమల వెంకటరెడ్డి పట్టాభూమి

అమీనా విలువ రూ. 500/-లు

—పై వక్కపాటి

D.Hr తరఫు అడ్వొకేటు

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

E P 3'/78 O S 12/68

State of A P

Represented by District Collector, Nellore. —D.Hr

Vs

బలదంకి రంగనాయకమ్మ వగయిరాలు

—J. D. Rs

పై నెంబరు E. P. మొత్తమును రాబట్టుటకు J D.ల తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో 5-12-83 తేదీన పగలు 11 గం॥ల లగాయతు బహిరంగ వేలము జరుపబడును. పాట దలచినవారు పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: నెల్లూరుజిల్లా రిజిష్ట్రేషన్ డి. బసూరు సబ్ రిజిష్ట్రేషన్ నంచిగుంట గ్రామములోని గ్రామనత్తం పొరంబోకు S. No 29/1 యిందుకు హద్దులు : తూర్పు వీధి, ద॥ S. No 29/1 గ్రామనత్తంలోని ఖాళీస్థలం, ప॥ రావిపాడు గ్రామమునకు పోవుదారి, ఉత్తరం S No. 29/1 గ్రామ నత్తంలోని ఖాళీస్థలం ఈ హద్దులలోని 30 అడుగుల పొడవు, 27 అడుగుల వెడల్పు గల మిద్దె యిల్లు, పడమ మిద్దె యింటికి తూర్పువైపున అనుకొని 27 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు గల మంగళూరు పెంకుల వరండాయున్నూ, మిద్దె యింటికి ఉత్తరంవైపు గుంత్రవి మంచినీళ్ళ బావి.

పాడి ప్రయం రు. 1000/-లు

Upset Price రు. 500/-లు

—యస్. మహదేవరెడ్డి

అసిస్టెంటు గవర్నమెంటు ప్లీడరు

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా 40-00

ఆరునెలలకు „ 20-00

కోళ్ల పెంపకంలో మేత ఒక సమస్యగా ఉంది!

ఎంతవరకు సద్వినియోగం అవుతున్నది: వీటివల్ల పేదవాళ్ళు ఎంతవరకు లాభపడగలుగుతున్నారు అనేది పరిశీలించవలసిన ముఖ్యమైన విషయాలు. పేదవారి ఉన్నతి కోసం ప్రభుత్వం కోళ్లను కోళ్లు ఇచ్చి పెంచుతున్నదంటే సదుద్దేశ్యంతోనే కాని పేదవాళ్ళు అవసరాల్ని ఎంతవరకు అర్థంచేసుకోగలుగుతున్నారు? ప్రభుత్వ చేయూతతో తాము ఎంతవరకు అభివృద్ధికి

పౌల్ట్రీ కాంప్లెక్సులు

(2 వ పేజీ తరువాత)

రాగలుగుతున్నారు? ఈ ప్రశ్నలవేసుకుంటే నిరుత్సాహం కలుగుతుంది. అసలు ప్రభుత్వం తలపెట్టిన ఇటువంటి కార్యక్రమాలన్నీ తమ అభివృద్ధికోసమని ఎంతమంది పేదవాళ్ళు అనుకోగలుగుతున్నారు అని ప్రశ్నించుకుంటే మరీ నిరుత్సాహం కలుగుతుంది. అప్పులంటే వేలంవెర్రి అయిపోయింది; అప్పు సద్వినియోగం చెయ్యాలనేది అలవాటైపోయింది. అప్పు తీసుకొనేటప్పుడే వడ్డీతో తిరిగి చెల్లించాలనే ఉద్దేశంతో తీసుకునేవాళ్ళు ఎంతమందో అనుమానమే: వాటిని గుటకాయస్వాహా చేసేవాళ్లే ఎక్కువ. ఇది తమకోసం, తమ బ్రతుకుతెరువుకోసం, తమ అభివృద్ధి కోసమనే తలంపే ప్రజల్లో ఉండటం లేదు. అందువల్లనే ప్రభుత్వ పథకాల కార్యక్రమాలు తగినఫలితాలనివ్వడం లేదు; ఇవి స్వాహాకార్యక్రమాలనే అపవాదుకు గురియవుతున్నాయి. కొందరైతే వీటిని కావలనుకొట్టి గ్రద్దలు వేయడంగా అభివర్ణిస్తున్నారనుకోండి; అటువంటివ్యాఖ్యలు సమంజసంకాదు.

కోళ్ళ సముదాయాలకు సంబంధించి చాలాకాలంనుండి అపవాదులు వినబడుతున్నాయి. చాలకాలం క్రితం హెచ్. కె. బాబు పేరుతో మొట్టమొదటగా ఏర్పడిన కాంప్లెక్సుకు సంబంధించి అప్పుడే సంచలనం వ్యాపించాయి. మేత, కోళ్ళు, గ్రుడ్లు కూడా దొంగతనం పోతున్నాయని. ప్రభుత్వం కల్పించిన అవకాశం దుర్వినియోగం కావింపబడుతున్నదని పుకార్లు వ్యాపించాయి. ఇంతదొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేనట్లు దాన్ని ఎవ్వరూ నిరోధించలేకపోయారు. ఈ కాంప్లెక్సు 38 యూనిట్లతో ప్రారంభమైంది. మొదటి బాచ్ అయిపోయిందట; రెండవసారి కోళ్ళను పెట్టాలి; కాని ఇవాళ ఆ యూనిట్లలో దాదాపు అన్నీ ఖాళీగానే వున్నట్లున్నాయి. 38 యూనిట్లంటే ఎంత వ్యయమో తెలుసా? అక్షరాలు సుమారు 7 లక్షల రూపాయలు? అదిలోనే ప్రారంభమైన ఈ వ్యవహారం అన్నిటికీ వ్యాపించింది. ఈ కాంప్లెక్సులు మొత్తం 614 మంది నిర్వహిస్తున్నట్లుంది. వీరు కోళ్ళను పెంచి గ్రుడ్లను అమ్మి ఎంతవరకు లాభపడుతున్నారో చెప్పలేముకాని రాత్రికి రాత్రికి ప్రభుత్వం సరఫరా చేసే మేత గ్రుడ్లు కోళ్ళు అమ్ముకోవడం ద్వారా మాత్రం లాభపడుతున్నారనే అభిప్రాయం వ్యాపించింది: కోళ్లవల్ల ఫలితం రావాలంటే ఐదారుమాసాలు ఓపిక పట్టాలి. అంత ఓపిక ఎంతమందికి ఉంటుంది? సత్వరలాభాలకు అది దగ్గరదారికదా! వాళ్ళు కాంప్లెక్సు పావనం చేసి పట్టుబడ్డారుగాని. పట్టుకోగలిగితే ఒక్క కాంప్లెక్సు కూడా తప్పించుకోలేరేమో నంటారు.

ఈ కాంప్లెక్సులకు సంబంధించి పైన వివరించినది ఒక కుంభకోణమైతే, ఇంకొకటి ఒకటున్నట్లుంది. ఈ కాంప్లెక్సుల నిర్మాణం తదితర వ్యవహారాల్లో అధికార్ల స్వాహా అర్ధ్యాయం ఏమీలేదా అనే అనుమానంకూడా కలుగుతున్నది. నెల్లూరుకు ఏడుమైళ్ళదూరంలో గ్రాండ్ ట్రంకురోడ్డు ప్రక్కన గ్రాండుగా కనపడుతున్న ఇంటిఆవరణం కోళ్లసముదాయాలను (Back yard poultry Complex) చూస్తే ఏమీతెలియని వారికికూడా అనుమానాలు రేకెత్తకపోవు. ఇక్కడ అటువంటి కాంప్లెక్సులు 31 వున్నాయి. ఈసంవత్సరం జూలైలో కాపోలు నిర్మాణం ప్రారంభమై అక్టోబరు 5 తేది మంత్రిణి శ్రీమతి ప్రతిభా భారతి ప్రారంభోత్సవం జరపనున్నారు ఈకేంద్రాలు. ఒక్కోదానికి రూ. 12500 లు అయిందట. అంటే అన్నిటికీకలిపి. దాదాపు నాలుగులక్షలు ఖర్చయింది. ఆకోళ్లకేంద్ర భవనాల స్థితి ఈరోజు ఏవిధంగా వుందో తెలుసా? పైన వేసిన పెంకులు కప్పువాలి మొన్నటి వర్షాలకు అంతా పడును: కొందరు, పైన టార్పాలిన్ పట్టలు వేసుకొన్నారు; కొందరు గడ్డి కప్పుతున్నారు. పైగా కట్టినగోడలు అప్పుడే పగుళ్ళుబాసాయి. అక్టోబరులో ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ కోళ్ళ ఇళ్లు నవంబరులోనే ఈవిధంగావుంటే, వచ్చే అక్టోబరునాటికి ఆనవాళ్ళుయినా ఉంటాయేమో మీరే ఆలోచించండి! నిర్మాణం సక్రమంగా జరిగివుంటే, అవినీతిలేకుంటే ఇవి ఇంత తొందరలో ఇంత దుస్థితిపాలవుతాయనుకోగలమా? కొన్నికోట్ల రూపాయలు దిగమింగిన సమష్టి వ్యవసాయక్షేత్రాలు నామరూపాలు లేకుండాపోయాయి. ఈ కోళ్లసముదాయాలకు ఆగతే పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరమని కలెక్టరుగారికి విన్నవిస్తున్నాము.

అది ప్రభుత్వసహాయంతో నడుస్తున్న కోళ్ళ పెంపక సముదాయాలకథ. ఇక ప్రయివేటుగా కోళ్ళ పెంపకంలో జిల్లా చాలా ముందడుగు వేసివుంది. జిల్లాలో మొత్తం పదిలక్షల కోళ్ళయినా వున్నాయని అంటనా, బహుశా హైదరాబాదు. విజయవాడల తర్వాత కోళ్ల పెంపకంలో రాష్ట్రంలో నెల్లూరుజిల్లాదే ముఖ్యస్థానం కావచ్చు. కోళ్ళఫారాలు దినదినాభివృద్ధి చెందడానికి అంత లాభదాయకంగా వున్నాయా? ఆ వృత్తి అంత ఆకర్షణీయంగా వుందా? అనుభవజ్ఞులెవరైనా కోళ్ల పెంపకంలోని సాధక బాధకాలను, లాభనష్టాలను శోధిస్తే బాగుంటుంది. గ్రుడ్లధర సుమారుగా వుంటున్నది. కాని మేతధర మందులఖర్చు పెరిగిపోయాయి. ధరలు పెరగడమేకాదు. ముఖ్యంగా మందులు ఎక్కువగా నాసిరకంగా వస్తున్నవి.

కోళ్ళపెంపకందార్లను రెండుమూడు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మొదటిది. ఏ 'బ్రీడ్' మంచిది అనేది ఒక సమస్య. ఒకరికి ఒకరకం లాభసాటిగా వుంటే, ఇంకొకరికి అదేరకం నష్టదాయకంగా వుంటున్నది. మేనేజిమెంటు లోపంవల్లకాదు; హేచరీలలోనే ఏదోలోపంవున్నదా అనిపిస్తున్నది. అందువల్లనే కొత్తగా కోళ్ళపెంపకానికి దిగేవారికి ఏరకం పిల్లలను ఎన్నుకోవడం అనేది పెద్దసమస్య అయింది. రెండవది మేత- స్వయంగా అన్నీ తెచ్చుకొని కలపుకోగలిగినవాళ్ళకుదిక్కులేదు, కాని మార్కెట్‌లోకాని వాడేవాళ్ళకే అన్నిసమస్యలూ ఎదురవుతున్నాయి. పి. ఎం. పి. వుంది; రోజుకు ఇరవై టన్నుల మేత ఉత్పత్తిచేసే యూనిట్ వుంది: కాని అక్కడ తయారయ్యేమేత కాంప్లెక్సులకే సరిపోతున్నది. బయటవాళ్ళకు ఇచ్చే దానికి వీలులేదు. పి. యం. పి. అంటే అందరికీ వుపయోగపడడంన్యాయంకాని, ఏ ఒకరికో అంకితంకావడం ఏమిటి? మెజిస్టిక్ ఫీడ్ నెల్లూరికి; మొదట చాల ఆశలు కల్పించింది; ఉజ్వల భవిష్యత్తువున్నదనిపించింది; కాని వాళ్ల భవిష్యత్తును వాళ్ళే పాడుచేసుకున్నారు: పేరుపోగొట్టుకున్నారు. ఇక గాద్రిక్ వంటి మేతలెగరి, అవి స్టాండర్డుగావేటాయని ఏమినమ్మకం? మేత మంచిదికాకుంటే కోళ్ళకు జబ్బులొస్తాయి. మందులమీద వేలుతగలెయ్యాలి, కోళ్ళుచస్తాయి. గ్రుడ్ల వుత్పత్తి పడిపోతుంది. పెంపకందారు దివాలా తీస్తారు. కోళ్ల పెంపకమంటే వేలలక్షలపెట్టుబడితో కూడుకున్నపని. నష్టం వస్తే కోలుకోలేరు. అందువల్ల మంచి మేత లభ్యమయ్యేట్లు ప్రభుత్వం చూడడం అవసరం. కోళ్ల పెంపకందార్లను ఎదుర్కొంటున్న మూడవసమస్య- గ్రుడ్ల మార్కెట్ ఏజెంటులచేతిలో వుత్పత్తిదారు నలిగిపోతున్నారు, నష్టపోతున్నారు.

ఇదీ నేటి కోళ్ళపెంపకందార్ల పరిస్థితి, వాళ్ళ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వమూ సహాయంచేయదు: పెంపకందార్లు ఐక్యతతో సంఘటనంతో, పరిష్కారమూ చేసుకోలేరు! అదే శోచనీయమైన విషయం!!

• • శ్రద్ధాంజలి



రాష్ట్రపతి బంగారు పతక గ్రహీత, రిటైర్డు డి. యస్. పి.

మా అభివృద్ధికి మూలపురుషుడు

శ్రీ వంగల్లు రాజశేఖర రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం

19-11-83 తేది శనివారం స్వర్గస్థులైనారు.

వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

30-11-83 తేది బుధవారం నిలుపు

1-12-83 తేది గురువారం ఎత్తుదేప

బుచ్చిరెడ్డిపాళెంలో స్వగృహమున జరుగును. కావున తెలుపడమైనది.

ఇట్లు
వంగల్లు కౌసల్యమ్మ (భార్య)
,, చంద్రారెడ్డి (అన్న)
,, వెంకటశేషమ్మ (వదిన)

వంగల్లు శ్రీనివాసులురెడ్డి (కుమారుడు)
,, లత (కోడలు)
లేబూరు యూన్సీ (కుమార్తె)
,, నారసింహారెడ్డి (అల్లుడు)

Edited, Printed & Published by [illegible] at the Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore. (A. P.)